# కార్తీక మాస శుభాకాంక్షలు

నవంబరు 2022
రు. 20/-

సంకల్ప బలం

సామాజిక విలువల మాసపత్రిక




వందే భారత్ ఎక్స్ ప్రెస్
మైసూరు-చెన్నై
वंदे भारत
EXPRESS


సెమీస్ లో భారత్ ని అవలీలగా ఓడించిన
ఇంగ్లాండ్
WOAKES
19
ENGLAND
TOI




# చైతన్యం
సంకల్ప బలం

సామాజిక విలువల మాస పత్రిక

నవంబరు 2022

సంపుటి -12 సంచిక - 2



వ్యవస్థాపక సంపాదకురాలు
**తీగవరపు శాంతి**


## ఈ సంచికలో....


సంపాదకీయం 4
- ఎడిటర్

దేశమును ప్రేమించుమన్నా 8
- శ్రీ భువనచంద్ర

పూరీ జగన్నాధస్వామి వైభవం 11
- శ్రీ పోచినపెద్ది మురళీకృష్ణ

సుందరకాండ అనుబంధం- పురగీత 13
- శ్రీ పాలెపు బుచ్చిరాజు

గుండె గుప్పెడు పని గంపెడు 14
-శ్రీమతి చిలకమర్తి లక్ష్మీ కుమారి

అగ్నిక్రియ బంధం 15
- శ్రీ పింగళి వెంకటరమణారావు

కార్తీకం - ఆధ్యాత్మిక దివ్యానుభూతి 22
- శ్రీ కొత్త రామానందం

హితోక్తులు 32
- శ్రీమతి తాళ్ళూరి లక్ష్మి

సంప్రదాయ సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన శ్రీ కోవెల సుప్రసన్న 33
- శ్రీ తుమ్మూరి రాం మోహనరావు

శ్రీ కర్పూర వసంతరాయలు 41
- శ్రీమతి కందాళం రజనీరాణి

దక్షిణ కాశి ఆలంపురం ఆలయాలు 45
- శ్రీ హరగోపాల్ మత్స్యరాజ

శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున క్షేత్రం 47
- శ్రీమతి విజయలక్ష్మి మత్స్యరాజ



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

## అత్యంత పవిత్రమైన మాసం -- కార్తీక మాసం

కృత్తికా నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించుట వలన ఈ మాసానికి కార్తీక మాసం అని పేరు. కార్తీక మాసానికి సమానమైన మాసం, శివ కేశవులకు భేదం లేని మాసం. శివారాధనకు, విష్ణువు ఆరాధనకు కార్తీక మాసం కన్నా ఉత్తమమైన మాసము లేదు. ఏ వ్యక్తి అయినా తన జీవితంలో తెలిసి కానీ, తెలియక గానీ ఎటువంటి పాపాలు చేసినా, పాపాలు పోగొట్టుకుని, పుణ్యం సంపాదించుకోవడానికి కార్తీక మాసానికి మించిన మాసము లేదని పండితులు చెబుతారు. ఈ నెల రోజులు భక్తి ప్రపత్తులతో ఆచరించే స్నానాలు, దీపారాధన, పూజలు, ఉపవాసాలు మనిషి జీవన విధానాన్ని క్రమ పద్ధతిలో పెట్టడానికి ఈ కార్తీక మాసం బాగా ఉపయోగపడుతుందని పెద్దలు చెబుతారు. ఏది ఏమైనా కార్తీక మాసాన్ని అందరూ ఎంతో పవిత్రమైన మాసంగా భావిస్తారు.

### కార్తీక మాసం ప్రాముఖ్యత

కార్తీక మాసం నెల రోజులూ ప్రత్యేకమే. ముఖ్యంగా శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన మాసం ఇది. నీటి మీద, మానవుల మనసు మీద చంద్రుని ప్రభావం అధికంగా ఉంటుంది. చంద్రుడు ఈ మాసంలో చాలా శక్తివంతంగా ఉంటాడు. అందుకే ఈ కార్తీక మాసాన్ని కౌముది మాసం అని కూడా అంటారు. చంద్ర కిరణాలతో, ఔషధాలతో రాత్రంతా ఉన్న నీటితో ఉదయాన్నే స్నానం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు దరి చేరవు. శరీరంలో ఉన్న ఉష్ణ శక్తిని బయటకి పంపడమే స్నానం ప్రధాన ఉద్దేశ్యం. మన శరీరం ఉష్ణ శక్తి కేంద్రంగా ఉంటుంది. ఎప్పు-టికప్పుడు ఉష్ణ శక్తి ఉత్పత్తి అవుతూ బయటకు పోతూ ఉంటుంది. అప్పుడే మనం ఉత్సాహంగా ఉంటాం. కార్తీక మాసం నెల రోజులు బ్రహ్మ ముహూర్తంలో స్నానం చేసి, ఆ చల్లదనాన్ని తట్టుకోగలిగితే సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్టే. కార్తీక మాసం నెల రోజులూ పర్వదినాలుగా జరుపుకుంటాం. కార్తీక మాస మహత్యాన్ని మొదట వశిష్ట మహర్షి జనక మహారాజుకి వివరించగా శౌనకాది మునులు ఇంకా వివరంగా చెప్పారు. అంతేకాక కార్తీక పురాణం చదివినా, విన్నా ఎంతో పుణ్యం అని మన పురాణాలు చెబుతున్నాయి. కార్తీక మాసంలో అర్చనలు, అభిషేకాలతో పాటు స్నాన దానాదులు కూడా అత్యంత విశిష్టమైనది. ఈ కార్తీక మాసంలో ప్రజలంతా అర్చనలు, అభిషేకా-లతో పాటు, స్నాన దానాదులు కూడా చేస్తూ ఉంటారు. కార్తీక మాసంలో శ్రీ మహా విష్ణువు చెరువులో, దిగుడు బావులలో, పిల్ల కాలువలలో నివసిస్తాడు. అందుకే ఈ మాసంలో వాపీ, కూప, తటాకాదులలో స్నానం ఉత్తమం.

## మునుగోడులో విజయకేతనం ఎగరవేసిన గులాబి
## మునుగోడు మొనగాడు కూసుకుంట్ల ప్రభాకర రెడ్డి

ఉత్కంఠంగా సాగిన పోరులో భాజాపాపై విజయం సాధించడంతో బాణ సంచా కాల్చి సంబరాలు చేసుకున్న తెరాస శ్రేణులు. విజయోత్సాహంతో తెలంగాణా భవన్ లోపెట్టిన ప్రెస్ మీట్ లో KTR మాట్లాడుతూ, పార్టీలో అందరికీ పేరు పేరున నల్గొండ ప్రజానీకానికి శిరసు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మునుగోడు ప్రజలు అభివృద్ధి, ఆత్మ గౌరవానికి పట్టం కట్టారు. రాజకీయాల్లో హత్యలుండవు. ఆత్మహత్యలే ఉంటాయి. నల్గొండ జిల్లాలోని 12 సీట్లు తెరాసకు కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు. రాజగోపాల్ రెడ్డి వెనుక మోదీ, అమిత్ షా ఉన్నారని అందరికీ తెలుసు. ఈ ఎనిమిది సంవత్సరాల్లో ఎన్నో ఉప ఎన్నికలు వచ్చాయి. ఎక్కడైనా డబ్బు మయం అయిందా? ఆత్మ విమర్శ చేసుకోవాలి బిజెపి. భాజపా నేతలు మునుగోడులో 15 సీఆర్పీఎఫ్ బృందాలను, ఐటీ కంపెనీలను దించారు. పార్టీ మారిన వెంటనే రాజగోపాల్ రెడ్డి ఖాతాలోకి 75 కోట్లు రాలేదా? ఓటర్లకు డబ్బు తెస్తూ పలువురు భాజాపా నేతలు పట్టు పడ్డారు. మా పార్టీ ఓటమిని, గెలుపును సమానంగా తీసుకుంటుంది.

ధనవంతులు పోటీ చేయడం వల్లే మునుగోడును డబ్బుమయం చేశారు. కారు గుర్తును పోలిన వాటికి 6000 ల ఓట్లు పడ్డాయి. 12 మంది తెరాస కార్య కర్తలను గాయ పరిచారు. ఈటల రాజేందర్, మహిళా ఓట్ల-ర్ల చేతులపై గోరింటాకుతో కమల గుర్తు వేశారు. 9 రాష్ట్రాల్లోని ప్రభుత్వాలను భాజాపా కూల్చివేసింది. ఉప ఎన్నిక రుద్దిన వారికి మునుగోడు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు. గతంతో పోలిస్తే తెరాస ఓట్లు 9శాతం పెరిగాయి. బిజెపి ధన అహంకారానికి మునుగోడు ప్రజలు బాగా బుద్ధి చెప్పారు. బండి సంజయ్, ఈటలని తిడితే మోడీని తిట్టి-నట్లే అన్నారు KTR. 10,113 ఓట్లతో బీజేపీ పై తెరాస గెలిచింది. క్రూరమైన రాజకీయాలకు బిజెపి తెర లేపింది. మోడీ, అమిత్ షా కోమటిరెడ్డిని వెనకుండి నడిపించారు. కుయుక్తులు పన్ని, మెజారిటీ తగ్గించగలిగారు కానీ గెలుపును ఆపలేకపోయింది బిజేపీ అన్నారు KTR. మునుగోడులో ధర్మమే గెలిచిందని మంత్రి జగదీశ్ రెడ్డి

అన్నారు.

### తెలంగాణా సమాజం తెరాస పక్షం --- మంత్రి హరీష్ రావు

### తెలంగాణా విత్ కెసిఆర్ అంటూ మంత్రి హరీష్ ట్వీట్ చేశారు

తెలంగాణా ప్రజలందరూ భవిష్యత్తులో కూడా మునుగోడు స్ఫూర్తిని కొనసాగించాలి అని మంత్రి హరీష్ రావు అన్నారు. తెలంగాణా ప్రజల ఆత్మ గౌరవానికి, భాజాపా కుట్రలకు మధ్య జరుగుతున్న పోరాటంలో తెలంగాణా పార్టీ పక్షాన నిలిచిన మునుగోడు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు మంత్రి హరీష్ రావు. తెలంగాణా సమాజం తెరాస పక్షాన ఉన్నట్లు మరోసారి ఋజువైందని, భాజాపా అహంకారాన్ని మునుగోడు ప్రజలు అణచివేశారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పునకు మునుగోడు నాంది పలికిందని, సిపిఐ, సిపిఎం పార్టీలు మను గోడులో ఇచ్చిన మద్దతుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని మంత్రి చెప్పారు. తెరాస విజయం కోసం కృషి చేసిన ప్రతీ ఒక్క నాయకునుకి, కార్య కర్తలకు కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలిపారు. MLA గా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 10 వ తేదీన ప్రమాణ స్వీకారం చేసారు. మంత్రి KTRహాజరయ్యా-రు .

### ఓడినా గట్టి పోటీ ఇచ్చిన బిజెపి

ఏనాడు డిపాజిట్ కూడా రాని నియోజక వర్గంలో గట్టి పోటీ ఇచ్చి 2వ స్థానంలో నిలిచింది బిజెపి. ఏది ఏమైనా హోరా హోరీ గా పోరాటం జరిగి, ప్రజలందరినీ టీవీ ముందు నుండి కదలనివ్వలేదు ఈ ఎన్నికలు. చదువుకున్న వారి దగ్గరనుండి చదువు రాని వారు కూడా చివరి వరకు ఎంతో ఉత్కంఠంగా చూసారు అనడం అతిశయోక్తి కాదు. కొందరు ప్రజలు బీజేపీ మీద ఆశక్తి చూపిస్తున్నారు. మరి కొందరు మాత్రం మన రాష్ట్రంలోకి బయట వారు ఎలా వస్తారు? అంటున్నారు అన్నది మాత్రం గమనార్హం.

### తెరాస పార్టీ పేరు మార్పు -- బహిరంగ ప్రకటన

తెరాస పేరును 'భారత్ రాష్ట్ర సమితి ' గా మారుస్తున్నట్లు ఆ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ బహిరంగ ప్రకటన జారీ చేశారు. ఈ పార్టీలో కొత్త పేరుపై అభ్యంతరాలుంటే పంపాలని సూచించారు. అభ్యంతరాలను 30 రోజుల్లోపు కేంద్ర ఎన్నికల సంఘానికి పంపాలని పేర్కొన్నారు. ఇప్పటికే నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీకి పేరు మార్పు ఇతరత్రా సవరణలు ఉంటె వాటిపై అభ్యంతరాలను స్వీకరించవలసి ఉంటుంది. దీనికోసం స్థానిక పత్రికలతో పాటు అన్ని భాషల పత్రికలలోనూ ప్రకటన ఇవ్వ వలసి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఈసీ ప్రకటన జారీ చేసింది.

## ఆంధ్ర ప్రదేశ్ వార్తలు

### భూములు సహా ఆస్తుల రిజిస్ట్రేషన్

భూములతో పాటు ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్ సేవలను ప్రయివేటుకు అప్ప జెప్పాలనే రాష్ట్రప్రభుత్వ ఆలోచన పై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సేవలు అధికార పార్టీ నేతలకు చెందిన సాఫ్ట్ వేర్ సంస్థల ద్వారా కొనసాగేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణలు. అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తామనే ముసుగులో ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాస్తవానికి డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ లకు తీసుకోవలసిన జాగ్రత్తలు అనేకం ఉంటాయి. ఇదిలా ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా 294 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉంటే, 70 శాతం అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. లక్ష-ల్లో అద్దె, చెల్లించని పరిస్థితి ప్రభుత్వానిది అని ఆరోపిస్తున్నారు

### ప్రధాని మోదీ పర్యటన

11 వ తేదీన ప్రధాని మోదీ బెంగుళూరులో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మోదీ వందే భారత్ ఎక్స్ ప్రెస్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఎక్స్ ప్రెస్ పరుగులు పెట్టనుంది. కెంపెగౌడ విమానాశ్రయంలో రెండో టెర్మినల్ ను ప్రధాని ప్రారంభించారు. అక్కడనుండి 5.30కు విశాఖకు చేరుకొని 10,742 కోట్లు విలువ చేసే 5 ప్రా-జెక్టులను శంఖుస్థాపన చేయనున్నారు. విశాఖలో రెండు రోజులు పర్యటించ నున్నారు. చాలా కాలం తరువాత మోదీ పిఎంఓ నుండి పవన్ కళ్యాణ్ కి ఫోన్ మోదీని కలవ వలసిందిగా. అందువలన పవన్ కళ్యాణ్11 వ తేన రాత్రి 5 పేజీల నోట్ తో సిద్ధమయ్యారు. మోడీ పవన్ తో భేటీ అవుతారు. రాజకీయంగా ఎటువంటి పరిణామాలుంటా-

యి? భవిష్యత్ కార్యాచరణ ఏ విధంగా ఉంటుంది? అనే రక రాకాల చర్చలు జరుగుతున్నాయి. మోదీ పర్యటనకు గ్రాండ్ వెలకమ్ చెప్పేందుకు బిజెపి సిద్ధమైంది, శోభాయాత్ర, ఆంధ్ర యూనివర్సిటీ లో బహిరంగ సభ కు అన్ని ఏర్పాట్లు జరిగాయి. విశాఖ పర్యటన అనంతరం 12వ తేదీన హైదరాబాదు లోని బేగంపేట ఎయిర్ పోర్ట్ లో దిగి ఆర్ ఎఫ్ సి ఎల్ ప్లాంట్ చేరుకొని అరగంట పాటు అక్కడ పరిశ్రమలో పర్యటిస్తారు. అనంతరం సభా స్థలికి చేరుకుంటారు. రామగుండం లోఎరువుల ఫ్యాక్టరీ జాతికి అంకితం చేస్తారు. అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. రాత్రి 8.50 కి డిల్లీ ఎయిర్ పోర్ట్ కి చేరు కుంటారు. తెలంగాణా లో మోడీకి వ్యతిరేకంగా నో ఎంట్రీ అని ఫ్లెక్షీలు పెట్టారు. తెలంగాణకు ప్రధాని చేసిందేమీ లేదు అని తెరాసా నాయకులు అంటున్నారు.

చిచ్చు పెట్టడం అలవాటే వైఎస్ కుటుంబానికి --- ఐకాస అధ్యక్షుడు

మూడు రాజధానుల ప్రతిపాదనలతో ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం వైకాపాకి అలవాటేనని, చివరకు అది మూడు రాష్ట్రాల డిమాండ్ కు దారి తీస్తుందని అమరావతి బహుజన ఐకాసా అధ్యక్షుడు SP నాయకుడు కోటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో ఆంధ్ర ప్రదేశ్ విభజనకు రాజశేజర్ రెడ్డి కారకులైతే, ఇప్పుడు జగన్ ఆ పని చేస్తున్నారని ధ్వజమెత్తారు.

6 రాష్ట్రాల్లో ఉప ఎన్నిక ఫలితాలు

తెలంగాణా మునుగోడు సహా దేశవ్యాప్తంగా ఆరు ఎసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు ఇలా ఉన్నాయి : బీజేపి ---4, ఆర్జేడీ -- 1, తెరాస --1.

జాతీయ వార్తలు

అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ సరైనదే .... సుప్రీం కోర్టు

ఈ డబ్ల్యూ ఎస్ లకు 10 శాతం రిజర్వేషన్లు కోటా కల్పించడం రాజ్యాంగ మూలా స్వరూపాన్ని ఉల్లంఘించినట్లు కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అగ్ర వర్ణాల్లో వెనుక బడిన వర్గాల్లో 10 శాతం కోటా విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు లో భారీ విజయం దక్కింది. ఈ రిజర్వేషన్లను సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. తుది తీర్పు నవంబర్ 5న వెలువరించింది. 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో 10శాతం రిజర్వేషన్లు కల్పించింది .

అత్యంత ప్రమాదకర స్థాయిలో ప్రమాదకరంగా కొనసాగుతున్న వాయు కాలుష్యం

ఢిల్లీలో గాలిలో నాణ్యత లోపించి ప్రజలు అనారోగ్యంతో పలు ఇబ్బందులు పడుతున్నారు. విష గాలితో ఢిల్లీ ప్రాంతమంతా మంచుతో ముసుకు పోయినట్లు అయిపోతోంది .

గొప్ప వారసత్వం ---- జస్టిస్ చంద్రచూడ్

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా, నవంబర్ 9న జస్టిస్ ధనుంజయ్ యశ్వంత్ చంద్రచూడ్ ప్రమాణ స్వీకారం చేశారు . రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రధాన న్యాయమూర్తి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. 50వ సుప్రీం కోర్టు జడ్జ్ గా శ్రీ చంద్రచూడ్ నవంబర్ 9 నుండి 2024 నవంబర్ 10 వరకు 2 సంవత్సరాలు పదవిలో కొనసాగుతారు. వీరు గతంలో అలహాబాద్, బొంబాయి హైకోర్టులో సీజెఐ గా పని చేసి, 2016 మే 13న సుప్రీంకోర్టు జడ్జ్ గా వచ్చారు. వీరి తండ్రి 44 సంవత్సరాల క్రితం ప్రధాన న్యాయమూర్తిగా, సుదీర్ఘ కాలం పని చేస్తే, ఇప్పుడు కుమారుడు అత్యున్నత పీఠాన్ని అధిరోహించే ఘట్టం భారత న్యాయ పీఠంలో తొలిసారి చోటు చేసుకుంది .

అంతర్జాతీయ వార్తలు

బ్రిటన్ ప్రధానిగా రిషిక్ సునాక్

బ్రిటన్ ప్రధానిగా భారతీయ మూలాలున్న రిషి సునాక్ నియమితులయ్యారు. తాజాగా అధికార కన్జర్వేటివ్ పార్టీ తరపున ప్రధాని పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైనా రిషిక్ బకింగ్ హామ్ ప్యాలస్ లో కింగ్ చార్లెస్ ను కలిసారు. అనంతరం రిషిక్ సునాక్ ను ప్రధాని పదవిలో నియమిస్తూ కింగ్ చార్లెస్ 3 ఉత్తర్వులు జారీ చేసారు. దీంతో రిషిక్ అధికారికంగా బాధ్యతలు చేపట్టేందుకు వీలు కలిగింది .

ప్రధానిగా రిషిక్ బాధ్యతలు చేపట్టిన అనంతరం జాతినుద్దేసించి కీలక ప్రసంగం చేసారు. ఇందులో ఆయన తన కంటే ముందు ప్రధానిగా పని చేసిన లిజ్ ట్రస్ కొన్ని తప్పులను సరిదిద్దడానికి తాను పదవీ బాధ్యతలు చేపట్టడానికి ఎన్నికయ్యానని వెల్లడించారు .

జపాన్ పై అణుబాంబు దాడులు సైనిక చర్యను మరింత తీవ్ర తరం చేసేందుకు ప్రయత్నిస్తున్న రష్యా : రష్యా అధ్యక్షుడు పుతిన్ తాజాగా రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ పై అణుబాంబుల దాడి ఘటనను తీసుకురావ-డం వార్తల్లోకెక్కింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ తో జరిపిన సంభాషణలో భాగంగా, యుద్ధంలో గెలిచేందుకు ప్రధాన నగరాల పైనే దాడి చేయాల్సిన అవసరం లేదంటూ జపాన్ పై జరిగిన అణు బాంబు దాడులను పుతిన్ ప్రస్తావించి-నట్లు ఓ వార్తా సంస్థ తెలిపింది. ఉక్రెయిన్ లో యుద్ధాన్ని ముగించేందుకు అణ్వస్త్రాలను ప్రయోగించాలన్న పుతిన్ ఆలోచనలను ఈ వ్యాఖ్యలు బలోపేతం చేస్తున్నాయని పశ్చిమ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో 1945 ఆగస్టు లో అమెరికా, జపాన్ లోని హిరోషిమా, నాగసాకిలపై రెండు అణుబాంబులను ప్రయోగించడం జరిగిన విషయం అందరికీ తెలిసిందే. ఈ దాడుల్లో లక్షలాది మంది మృతి చెందారు . దీంతో జపాన్ యుద్ధంలో లొంగిపోతున్నట్లు ప్రకటించింది. మానవ చరిత్రలో అణ్వాయుధ దాడులు జరిగింది ఈ రెండు ఘటనల్లోనే .

ఈజిప్తులో కప్-- 27వ సదస్సు

మానవాళి మనుగడకు పెను సవాళ్లు విసురుతున్న వాతావరణ సమస్యలు, నివారణకు తీసుకో-వలసిన చర్యలపై విస్తృత స్థాయిలో సమావేశాలు జరపడానికి ప్రతిష్టాత్మక కాన్ఫరెన్స్ కాప్ -27 సదస్సు ఈజిప్టు లోని షర్మ్ ఎల్ షేక్ పట్టణంలో 4వ తేదీన లాంఛనంగా ప్రారంభమైంది అనేక దేశాల అధినేతలు 5 నిమిషాల చొప్పున ప్రసంగించి పర్యావరణంలో ప్రతికూల మార్పులపై తమ తమ ప్రభుత్వాలు చేస్తున్న పోరాటాల గురించి వివరించి, తాము ఏం ఆశిస్తున్నది చెప్తారు. మన ప్రధాన మంత్రి మోడీ కాపీ-27 కు హాజరు కావడం లేదు. పర్యావరణ పరిరక్ష-ణకు అవసరమైన నిధులు, సాంకేతిక సరఫరా పెంచేలా అభివృద్ధి చెందిన దేశాలను భారతదేశం తాజా సదస్సులో డిమాండ్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశం ఈ నెల 18 వరకు కొనసాగుతుంది .

ప్రజా వాంఛ

ఈ విధంగా ప్రపంచ వార్తలు ఉంటే, మనదేశంలో ఎన్నికలంటే చాలు డబ్బు కట్టలతో, మద్యం పంపకాలతో, నీతి నిజాయితీ అనేవి ఇటు ప్రజలు, రాజకీయ నాయకులు మరచి పోయి ఎన్నికలు జరుపుతున్నారు. ఉచితంగా వస్తే పినాయిలైనా తాగచ్చు అనే సామెత లాగా ప్రజలు, పదవులు, అధికారమే ప్రధానంగా రాజకీయ నాయకులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ, విమర్శలు చేసుకుంటూ ఉంటే, నిజంగా ప్రజలు పడుతున్న బాధల గురించి పట్టించుకునేవారు ఎవరు? దేశ భవిష్యత్తు గురించి ఆలోచించే వారు ఎవరు? మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా, మనలో మనమే కొట్టుకుంటుంటే, పరాయిదేశాల నుంచి మన భవిష్యత్తు ప్రశ్నార్థకం కాదా? మన రాజ్యాంగంలో మన వ్రాసుకున్న ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల వలన అని రాసుకోవడం వరకేనా?

సక్రమ పరిపాలన ఎప్పుడు ఆచరణలో చూస్తాం? ఈ విషయాలన్నీ పెద్ద ఎత్తున చర్చలు జరిగి , ప్రచారం లోకి వచ్చి, ప్రజలందరి దృష్టికీ తీసుకు రావలసిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే మనది ప్రజాస్వామ్యం అని చెప్పుకోవడానికి అర్థం ఉంటుంది. ముఖ్యంగా ప్రజల్లో తీవ్రమైన చైతన్యం రావలసిన అవసరం ఎంతైనా ఉంది. చైతన్యమే సంకల్పబలం కావాలి. మర్శలు చేసుకుంటూ ఉంటే, నీతి, నిజాయితీగా ఉండే ప్రజల బాధల గురించి పట్టించుకునేవారు ఎవరు? ముఖ్యంగా ప్రజల్లో తీవ్రమైన చైతన్యం రావలసిన అవసరం ఎంతైనా ఉంది. చైతన్యమే సంకల్పబలం కావాలి.

సర్వేజనాః సుఖినోభవంతు



తీగవరపు శాంతి

# దేశమును ప్రేమించుమన్నా

భువనచంద్ర



"ఓయ్ రాముడోయ్ ...యంత్రాలొచ్చాయి. అవే సిమెంటు ఇసుకా మనం అనుకున్న పాళ్ళలో కలుపుతయ్యంట!" ఆశ్చర్యంగా ఓబులేసుతో అన్నాడు అనంతాచారి. అనంతాచారి చాలా మంచి మేస్త్రీ. వాస్తు తెలిసిన వాడు. ముహుర్తాలు నిర్ణయించగలిగిన వాడు. అన్నిటికీ మించి ఇల్లు ఎలా కావాలంటే అలా అనుకున్న బడ్జెట్ కి మించకుండా చక్కగా కట్టే సమర్థుడు. ఓబులేసు తలపంకించాడు. ఓబులేసు కాంట్రాక్టరు. ఓబులేసు తండ్రి పేరు ముత్తయ్య శెట్టి. గంగారాం ఓబులేసుకి పిల్లల్లేరని మొక్కుకుంటే పుట్టాడు గనక కొడుక్కు ఓబులేసు అని పేరు పెట్టాడు.

"ఎక్కడ చూశావయ్యా ఆచారీ?" ఓ నిమిషం ఆగాక అన్నాడు ఓబులేసు.

"బెజవాళ్ళోనండి. మనం పది రోజుల్లో కలిపే సిమెంటూ, ఇసుకా అది ఒక్క పూటలో కలుపుతుందండీ" తాను చూసిన యంత్రాన్ని విధ విధాలుగా వివరించాడు అనంతాచారి.

"వెళ్లి చూసొద్దాం" ముక్త సరిగా అన్నాడు ఓబులేసు. అన్ని పొదుపుల కంటే మాట పొదుపు మహా ముఖ్యమని ఓబులేసుకు చిన్నప్పుడే ముత్తయ్య శెట్టి చెప్పాడు.

***

"ఓ ఎకరం దున్నాలంటే ఓ తండ్రీ ముగ్గురు కొడుకులూ, మార్చి మార్చి దున్నితే ఒకటిన్నర నుంచి రెండ్రోజులు పడుతుంది. అదే ట్రాక్టర్ అయితే మూడు గంటల్లో ఫినిష్" పట్నంలో చదువుకొచ్చిన కొడుకు చిన్నారాయణ తండ్రితో చెప్పాడు. "ఇంకా?" అన్నాడు చిన్నారాయణ. "ట్రాక్టరుంటే బండీ, ఎడ్లూ, వాటికి పాలేళ్లు అక్కరలేదు. బండి కంటే పదింతల బరువు ట్రాక్టరని ట్రాలీలో చులాగ్గా ఏసుకెళ్లొచ్చు" ఉత్సాహంగా వివరించాడు చిన్నారాయణ. "చూద్దాం" ఓ నిశ్చయానికి వచ్చి అన్నాడు తండ్రి.

*****

"జిరాక్స్ మిషన్ తెప్పిద్దాం డాడీ... వందల కొద్దీ కాపీలు బడబడా తియ్యొచ్చు. ఎంతకాలం ఇంకా ఆ టైపు మిషన్లు కార్బను పేపర్లు సైక్లో స్టైలింగ్ మిషనూ!" జిరాక్స్ మిషన్ గురించి చక్కగా వివరించి అన్నాడు ప్రసాదు. "అలాగే!" సాలోచనగా అన్నాడు చిదంబరరావు.

****

"ఈ జిరాక్సులూ అవీ ఎప్పుడో రామాయణ కాలం నాటివి తాతా. నాలుగు కంప్యూటర్లూ నాలుగూ స్కానర్లూ పెట్టుకుంటే చాలు. సెల్ ఫోన్ రీచార్జ్ దగ్గర్నించి ఆధార్ కార్డు సవరణ వరకూ అన్నీ మనమే నడిపించొచ్చు. స్పైరల్ బైండింగ్ కూడా పెడదాం" ఉత్సాహంగా తాత హనుమంతుతో అన్నాడు చిన్నీ, వారం రోజులలో వాయుపుత్రా కంప్యూటర్ సెంటర్ వెలిసింది. భోజనం కావాలా? నడిచో బండి మీదో హోటల్ కెందుకూ? జొమాటో వాడికిస్తే నీ ఇష్టం వచ్చిన హోటల్నించి ఇష్టం వచ్చిన అయిటం పట్టుకొస్తాడు.

కూరగాయలకూ సరుకులకూ బజార్లకు ఎందుకూ వెళ్ళడం? పెళ్ళాం తప్ప ఆన్ లైన్లోనే ఆర్డరిచ్చుకోవచ్చు.

జూసులు కష్టపడి తియ్యకు. రెడీ మేడ్ వి ఉన్నై.

వంటలు చెయ్యకు. రెడీ టు ఫ్రై ఉన్నై.

బట్టలు కుట్టించకు. రెడీ మేడ్ ఉన్నై. చిరిగిన చెప్పులు కుట్టక్కర్లా. యూజ్ అండ్ త్రో.

కంచాలు, గ్లాసులూ, ప్లేట్లూ ... యూజ్ అండ్ త్రో.

అన్నీ యూజ్ అండ్ త్రో.

తీర్థయాత్రలు ఎందుకూ? యూట్యూబ్ లో నీకిష్టమైన తీర్థాల్ని ఇష్టమొచ్చినప్పుడు చూసే ఫెసిలిటీ ఉండగా!

సినిమాలకి థియేటర్ల ఖర్చు ఎందుకూ? హోమ్ థియేటర్లో లక్షా తొంభై సినీమాలు అదీ లక్షా తొంభై భాషల్లో చూసే వీలుండగా!

చుట్టాలు పక్కాలు ఇంటికి రావడం వాళ్లకి మర్యాదలు చేసి తిండి పెట్టడం ఎందుకూ? హాయిగా సెల్ ఫోన్లో వీడియో కాల్ చేస్కో. అందర్నీ కలవాలంటే జూమ్ లో ఝూమ్మంటూ చూసేయ్. పెళ్లి కూడా మనింట్లోనే ఉంటూ చూడొచ్చు... జరిగేది అమెరికాలోనైనా ఆఫ్రికాలోనైనా సరే.

మైదానాలూ ప్లే గ్రౌండ్లూ, రోడ్లూ ఎందుకోయ్ నడకలకి? వాకింగ్ మెషిన్ ఉందిగా!

వాషింగ్ మెషిన్ ఉందిగా! బట్టలుతకడానికీ.

పనిమనుషులెందుకూ డిష్ వాషర్, ప్రతి పనీ ఓ 'యాప్' ద్వారానే!రోబో స్వీపర్ ఉండగా. ప్రతి పనీ రిమోట్ ద్వారానే!

ఒళ్ళు అలవకూడదు. డయాబెటిక్, BP మందులు ఉందనే ఉన్నాయి. ఒళ్ళు తగ్గించుకోడానికి ప్రకృతి ఆస్రమాలూ ఫైవ్ స్టార్ ఫెసిలిటీసూ ఉన్నాయి.

బోరు కొట్టకుండా 'బార్లు' ఉన్నాయి. మనిషన్నవాడికి ఇంకేం కావాలీ?

ఒక్క సిమెంటు మిక్సింగ్ యంత్రం ఒచ్చి లక్షలమంది గృహ కూలీల పొట్టలు కొట్టింది. నిర్వ్యాపారుల్ని చేసింది.

ట్రాక్టరొచ్చి కూలీల పొట్ట కొట్టింది. పనిగంటల్ని భీకరంగా తగ్గించి రైతుబిడ్డల్ని పేకాటరాయుళ్ళుగా నిక్షేపరాయుళ్ళుగా మార్చింది,(అప్పట్లో). ఒక్కొక్క నూతన ఆవిష్కరణ, నూతన ప్రయోగము మానవాళికి మహామేలు చేస్తున్నట్లు పైకి కనిపించింది గానీ, నిరుద్యోగుల్ని పెంచడంలో తన పాత్ర ఘనంగా పోషించింది. వృత్తివిద్యలు మూలపడ్డాయి. కుటీర పరిశ్రమలు కూకటివేళ్ళతో పెకలింపబడ్డాయి.

ఎవడో సరికొత్త నినాదం ఇస్తాడు. బంద్ లు జరుగుతాయి, ఘెరావ్ లు జరుగుతాయి. సమ్మెలు జరుగుతాయి. జనాలు రోడ్లమీదికొచ్చి రహదారులని స్తంభింప జేస్తారు. కొట్లాటలు షాపులు మూయించడాలు. లేకపోతే లూటీలు.

నాయకులు ఇళ్ళల్లో నిక్షేపంగా కూర్చుంటారు. కలుగులో హాయిగా కూర్చున్న ఎలుకల్లాగా. అనుచరులు కొట్టుకుచస్తారు. నాయకులు తీవ్ర, అతి తీవ్ర, మహా తీవ్ర దిగ్భ్రాంతుల్ని వ్యక్తం చేస్తారు. మరుసటి రోజుకి అన్నీ మామూలే.

ఎవరి సిద్ధాంతాలు వాళ్ళవి. కొన్ని ఇతర దేశాలనుంచి దిగుమతి అవుతాయి. తెలిసీ తెలియని పిల్లలు ఆ సిద్ధాంతాలకీ ఉద్యమాలకీ ఆకర్షింపబడతారు. పోరాటం పేర జీవితాన్ని పణం పెడతారు. వారి వర్తమానమూ భవిష్యత్తు కూడా అంధకారములోనే వుంటాయి.

గ్రీన్ రివల్యూషన్, టెక్నికల్ రివల్యూషన్, ఇలా రకరకాల విప్లవాలు మనిషినీ మనసునీ జీవితం నుంచి పక్కకి లాగుతూనే వుంటాయి. లేనివాళ్ళని ఉన్నవాళ్ళు బానిసలుగా చేస్తూనే వుంటారు. దోచుకుంటూనే వుంటారు. సూర్యుడూ, చంద్రుడూ పగలూ రాత్రీ నడుస్తున్నంత నిశ్శబ్దంగానే, సమాజమం సర్దుకుపోతూ వుంటుంది.

******

"ఇవ్వాళ భగినీ హస్త భోజనంరా నాయనా. అక్క ఇంటికి వెళ్లి భోంచెయ్యాలిట" పాపం ఓ ముసలామె కొంగున కట్టుకున్న చిల్లర డబ్బులు తీసిస్తూ చిరుగుల చొక్కా కొడుకుని కూతురు దగ్గరకు పంపే ప్రయత్నిస్తోంది.

ఎక్కడ్నించి వచ్చిందీ సరికొత్త సంప్రదాయం? ఎవడో తెలివిగా ఓ

కట్టుకథ అల్లి జనంలోకి విసురుతాడు.

జనాలు వెర్రెత్తినట్టు ఆ కట్టుకథ ఎంతవరకూ నిజం అని కూడా ఆలోచించకుండా ఆచరణలోకి తెస్తారు.

అక్షయ తృతీయ రోజున బంగారం కొంటే, అర్జంటుగా కుబేరులవుతారని ఓ సరికొత్త కట్టుకథ పుడుతుంది. జనాలు పుస్తెలు అమ్మి అయినా ఆరోజు బంగారం కొనేస్తారు. ఓణీ పండగలు, పంచె కట్టించే పండుగ, 'మెహేందీ' బారాత్, సంగీత్. ఇలా ఉత్తర భారతం నించో మరోచోటు నించో సరికొత్త కార్యక్రమాలు పెళ్ళిళ్ళలో దిగుమతి అవుతాయి. కోటీశ్వరుల కథకేం! హాయిగా అన్నింటినీ పాటిస్తూ టాక్స్ కి చిల్లులు పెడతారు. సమస్య మధ్య తరగతికే!

పెళ్ళిలో ముఖ్యం కోరియోగ్రాఫరు, ఫోటోగ్రాఫరూ. పెద్దవాళ్ళు కుంటుతూ కునుకుతూ స్టేజీ ఎక్కి ఎవర్నీ పట్టించుకోని వధూవరుల్ని దీవించి, ఓ ఫోటోనో వీడియోనో కావించుకుని భోజనశాలని వెతుక్కుంటారు.

వంటలు ఏ ప్రాంతానికి సంబంధించినవో నలభీములు కూడా చెప్పలేరు. థాయ్, చైనీస్, సింహళీస్, వెస్టన్, హంగేరియన్, ఆఫ్రికన్, జపనీస్ ఏదైనా వంటకం కావొచ్చు. అన్నిటి టేస్టూ ఒకటే.

పెళ్ళికొడుకు సూట్ లో ఉంటాడు. పెళ్ళికూతురు గుంటూరుదైనా గుజరాతీ చీర కట్టుతోనే ఉంటుంది. నెహ్రూ కోటులో వియ్యంకులు కనులవిందు చేస్తారు. కొరియో, విడియో, ఫోటోగ్రాఫర్ల ఫీజు ఏనాడో వేలు దాటి లక్షలూ కోట్లలోకి వచ్చింది.

ప్రీ వెడ్డింగ్ షూట్, అనగా పెళ్ళికి ముందే రకరకాల డ్రెస్సులతో పెళ్లికొడుకూ పెళ్ళికూతుళ్ళని, వారి తల్లిదండ్రుల్నీ, పెంపుడుకుక్కల్నీ, పిల్లుల్నీ చిత్రీకరించే 'తంతు' మహా ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది. పేలికలూ వాలికలూ కుట్టేవాడు డ్రెస్ డిజైనర్. వాడి ఫీజూ లక్షల్లోనే. పోస్ట్ మ్యారేజ్ షూట్లూ ప్రత్యేకమైనవే. కొన్ని ఫోటోలు ప్లే బాయ్ మేగజైన్ వాళ్ళు కూడా దడుసుకునేంతగా ఉంటాయి.

ఇంతా కష్టపడి చేసిన పెళ్లి ఎప్పుడు పెటాకులవుతుందో పుట్టించిన వాడిక్కూడా తెలీదు.

"ఇవేం పెళ్ళిళ్ళురా?" ఓ ముసలాయన,

"నీకేం తెలుసూ పెళ్ళంటే... నోరు మూసుకో" యువకుడు ఉవాచ.

సెల్ ఫోన్లో పాఠాలు చెప్పబడతాయి. ఇంటర్నెట్ లోనే రుణాలు ఇవ్వబడతాయి.

పెళ్ళైనా, చావైనా, శోభనమైనా, తద్దినమైనా అందరి చేతుల్లోనూ 'చరవాణి' ఉండాల్సిందే. కళ్ళున్నా సెల్ ని తప్ప మరోదాన్ని జనాలు చూడరు.

చెవులున్నా వారి వారి టాబ్ నో, సెల్ నో తప్ప ఎవర్నీ వినరు. సెల్ లో తప్ప జనాలు ఎదుటివారితో మాట్లాడరు. మాట్లాడే భాషా 'సీరియల్స్' లోని భాషే!

అయ్యా... ఇదీ నవభారతం...ఇదీ యువభారతం.

'దేశమంటే మట్టికాదోయ్' అన్న గురజాడ వారి మాట ఎప్పుడో మారిపోయింది.

దేశమంటే ఏమిటీ?

సరిహద్దులో కాపలా కాసే సైనికుణ్ణి అడగండి.

రేబవళ్లు ప్రయోగశాలల్లో నిద్రాహారాలు మాని శ్రమించే సైంటిస్టు ని అడగండి.

మారుతున్న మనుషుల్ని చూడలేకా, యీ మార్పు తెచ్చే హీనాతిహీనమైన సంఘటనలని జీర్ణించుకోలేక గుడ్లనీరు కుక్కుకుంటూ కుమిలిపోయే దేశమాతని అడగండి.

లేదా?

అన్నీ తెలిసి ప్రవాహంలో దూకి మరీ కొట్టుకుపోయే 'మనసు'ల్నే అడగండి.

జై జవాన్! జై కిసాన్! జై భారత్! జైహింద్

మళ్ళీ కలుద్దాం

భువనచంద్ర

# పూరి జగన్నాథ స్వామి వైభవం

డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ



పూరి జగన్నాథుని రథయాత్ర తెలుగువారికి అత్యంత ప్రీతి పాత్రమై నది.కాని ఆ స్వామికి సంబంధించిన పురాణగాథ సంపూర్ణంగా కొద్దిమందికి మాత్రమే తెలుసు.

స్కాందపురాణాంతర్గతమైన జగన్నాథ క్షేత్ర మాహాత్మ్యాన్ని యథామూ లంగా, సరళ, వ్యావహారిక భాషలో అనువదించి మన పాఠకులకు ప్రతి నెల అందిస్తున్నాము. చదవండి, చదివించి మోక్షాన్ని పొందండి.

- సంపాదకురాలు

**41,వ అధ్యాయం.**

**పుష్యాభిషేక విధి.**

పుష్యమాసంలో పౌర్ణమి రోజున పుష్యస్నానోత్సవాన్ని నిర్వహించాలి. ఏకాదశిరోజున ఈశాన్యదిక్కున ఈ ఉత్సవానికి అంకురార్పణ. ప్రతిరోజు స్వామికి నృత్య,గీతాలతో, ఉపహారాలతో, రాత్రిసమయంలో బలిని సమర్పించాలి. చతుర్దశి రోజున ఎనభై ఒక్క బంగారు కుండలు తీసుకొని,ఇరవైఒక్క కుండల్లో ఆవునేతిని నింపి, స్వామి ఎదురుగా ఉంచాలి. మధ్యలో ఒక అద్దాన్ని ఉంచాలి. రాత్రి నృత్య గీతాలతో జాగరణ చేయాలి. ఉదయాన్నే ఆయా దేవతలకి, మోదుగ సమిధలు, చరులు, నేతితో ఆహుతులుఇవ్వాలి. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు సబంధించిన మంత్రాలు వేయిసార్లు చదువుచు, ఆవాహన చేయాలి. పురుషోత్తమునికి ఉపచారాలు చేసి,అద్దం చూపించాలి. పురుషసూక్తం చదువుచు బంగారు కుండలను అభిమంత్రించాలి. స్వామికి పవనసూక్తం,శ్రీసూక్తం చదువుచు స్వామికి ఆ కుండలలోని నీటితో అభిషేకం చేయాలి.నేతికుండల లోని నేతితో విష్ణు మంత్రం చదువుతూ అభిషేకం చేయాలి. ( 1- 11 )

నిర్మాల్యాలను తీసివేసి, చందనాన్ని రాయాలి. స్వామిని పుష్ప మాలలతో అలంకరించాలి. సుదర్శన చక్రం మొదలయిన స్వామి ఆయుధాలను పూజించాలి. రత్నాలతో చేసిన గొడుగును పట్టి స్వామిని పూజించాలి.



లక్ష్మీ సహితుడైన స్వామిని అర్చించాలి. శంఖాన్నిపూరించాలి. చామరాన్ని వీచాలి. ఊయలలో స్వామిని ఉంచి, ఊపుతూ నృత్య,గీతాలతో స్వామిని అర్చించాలి. వందిమాగధులు స్వామిని స్తుతించాలి. బ్రాహ్మణులు జయ జయ ధ్వానాలు చేస్తూఉండాలి. దూర్వాలు, అక్షింతలుతీసుకొని, మూడుసార్లు స్వామిని అర్చించాలి. ఆవునేతితో పెట్టిన దీపంతో స్వామికి నీరాజనం ఇవ్వాలి. బంగారు పళ్ళెంలో తాంబూలం ఉంచి స్వామికి సమర్పించాలి. బ్రాహ్మణులకి దక్షిణఇవ్వాలి. పుష్యస్నానం చూసినవారికి కోరిన కోరికలన్ని తీరుతాయి. దీర్ఘాయుషు కలిగిన సంతానాన్ని పొందుతారు. దారిద్ర్యం పోయి, బ్రహ్మవర్చస్సు పొందుతారు.( 1-23)

స్కాందపురాణం లోని వైష్ణవ ఖండంలో, పురుషోత్తమ క్షేత్రమాహాత్మ్యంలో పుష్యాభిషేకము అను నలభై ఒకటవ అధ్యాయం సమాప్తం.



# నూటపదహార్లు కందాల్లో సుందరకాండ

## (అనుబంధము)



పాలెపు బుచ్చిరాజు

## పురజన గీత

17) పలికితి మా పై దయతో
వెలగల హితవచనములని వేనోళ్ల దగన్
ఇలవేలుపు రఘురాముని
పలువిధముల పొగడ దొడగె పామర జనముల్


18) ప్రజలెన్ను ప్రభువె ప్రభువగు
ప్రజలను బిడ్డలుగ రాజు పాలన సేయన్
ప్రజలు సుఖించెడి రాజ్యము
నిజమగు సురలోకమగును నిక్కము మహిలో!

**(గోస్వామి తులసీదాసు రచించిన "రామచరితమానస్ " ఉత్తర కాండము లో పట్టాభిషేకానంతరం పౌరులకు శ్రీరాముడు చేసిన హితబోధ ఆధారంగా. )**

**రచన : పాలెపు బుచ్చిరాజు.**

# గుండె గుప్పెడు పని గంపెడు

శ్రీమతి చిలకమర్తి లక్ష్మీ కుమారి




మనం 'హృదయం' అనే సంస్కృతపదాన్ని heart అని ఆంగ్లంలో అంటాం. ఈ హృదయం అనే పదం ఎంతో శాస్త్రీయంగా రూపుదిద్దుకున్న పదం. శతపథ బ్రాహ్మణంలో 'హృదయం' అనే శబ్దం యొక్క అర్థాన్ని వ్యాఖ్యానిస్తూ " హరతి దదాతి యాపయతి ఇతి హృదయం" అని వివరణ ఇవ్వడం జరిగింది.

హృ అనే ధాతువు నుంచి హరతి అనే క్రియా పదం ఏర్పడుతుంది. హరించుట (స్వీకరించుట ) అని దానికర్థం . 'దా' దానే అనే ధాతువు నుండి దదాతి అనే క్రియా పదం ఏర్పడుతుంది. ఆ పదానికి ఇచ్చుట అని అర్థం. 'యా' ప్రాపణే ధాతువు నుంచి యాపయతి అనే క్రియాపదం ఏర్పడుతుంది. ఆ పదానికి పొందించుట, చేర్చుట అని అర్థం. ఈ మూడు ధాతువుల మూల రూపాలను గుదిగుచ్చి హృదయం అనే పదాన్ని ఏర్పరిచారు. ఇప్పుడు గుండె పని ఏమిటో గమనిద్దాం. అది శరీరావయవాల్లోని రక్తాన్ని తన దగ్గరకు లాక్కుంటుంది, ఊపిరి తిత్తులకు అందిస్తుంది. అక్కడ శుభ్రపడిన రక్తాన్ని శరీరావయవాలన్నిటికీ చేరుస్తుంది. గుండె చేసే ఈ బ్రహ్మాండమైన పనిని ముచ్చటగా మూడు అక్షరాల్లో బంధించి మనకందించారు మన పూర్వీకులు. వారి ప్రతిభ, శాస్త్రీయ పరిజ్ఞానం ప్రశంసనీయం. ఆ విషయం అలా ఉంచితే మరో ముఖ్యమైన అంశం ఇక్కడుంది. అదేంటో గమనిద్దాం.

మన శరీరంలో రక్తం అనే ద్రవపదార్థం ఉందని తెలిసినా అది శరీరమంతా ప్రసరిస్తుందనే విషయం పాశ్చాత్యులకు చాల కాలం వరకు తెలీదు. విలియం హార్వే అనే సుప్రసిద్ధ బ్రిటిష్ శాస్త్రవేత్త (1578 - 1657A.D) శరీరంలో హృదయం ద్వారా రక్తం ప్రసరిస్తుందని నిరూపించారు. కాని రక్తం గుండెకు ఎలా చేరుతుంది అనే విషయాన్ని మాత్రం చెప్పలేక పోయారు. ఆ తరువాత మార్సెల్లో మాల్పిగీ (1628-1694 ) అనే ఇటలీ శాస్త్రవేత్త రక్తం గుండెకు చేరే విధానాన్ని చక్కగా నిరూపించారు. అంతవరకు ప్రపంచానికి తెలియని రక్తప్రసరణ సిద్ధాంతం భారతీయులు కొన్నివేల సంవత్సరాలక్రితమే తెలుసుకోగలగడం ఆ విషయాన్ని హృదయ అనే పదంలోనే భద్రపరచగలగడం మనకు గర్వకారణం .

హమారా భారత్ మహాన్ .

# అగ్నిక్రియ బంధం



రామారావుకి చదువబ్బలేదు. తండ్రి భీమారావుకి ఒక పెద్ద కిరాణా దుకాణం ఉంది. భీమారావు మొదట్లో అయిదు సంవత్సరాలు ఓ డాక్టరుగారి దగ్గర కాంపౌండర్ ఉద్యోగం చెయ్యడం మూలాన, అనుమతులు పొంది, మందులవిభాగం కూడా తెరిచి దుకాణం పేరు మార్పించేశాడు. చదువుకున్నవాళ్లు కూడా సమయాభావం చేత చిన్నాచితకా అస్వస్థతలు వస్తే, డాక్టర్ల వద్దకు పోక స్వంత వైద్యం చేసుకొనే రోజులు.వైద్యులకి ఫీజులిచ్చే స్తోమత లేక పేదలు నేరుగా మందుల షాపులకు పరుగులు తీసే రోజులు. భీమారావు కిరాణామందులషాపు అమ్మకం బాగానే ఉంటూ వచ్చింది. భీమారావు పెద్దకొడుకు ప్రసాదరావు బి.ఏ. ప్యాసైన తర్వాత చదువు మానేసి దుకాణంలో కూర్చున్నాడు.

రామారావు భీమారావు సంతానంలో మూడోవాడు, అన్నదమ్ముల్లో రెండోవాడు. ఆఖరిబిడ్డ కాబట్టి ఇంట్లోని అందరి గారాబాలకి నెలవైపోయి మనిషి బిరుసెక్కిపోయాడు. రామారావుకి చదువు తలకెక్కకపోయినా, దస్తూరి ముత్యాలకోవలా ఉండడం మూలాన, పేపర్లు దిద్దేవారికి తప్పుడు సమాధానాలు, అక్షరదోషాలు తలనొప్పి లేకుండా కనిపించే కారణంగా మార్కులు తక్కువ పడేవి. అయితే కనికరించి మొత్తం పేపరు మీద ఓ రెండు మూడు మార్కులు అదనంగా ఇచ్చేసేవారు. హిందీ సినిమాలన్నా, హిందీ చెప్పే మాస్టారుగారన్నా మహా మక్కువ. హిందీలో మట్టుకు మంచి మార్కులే వచ్చేవి. తొమ్మిదో తరగతి వరకూ ఎలాగో గట్టెక్కిపోయినా, పదోతరగతి బోర్డు పరీక్షల్లో బోల్తా కొట్టేశాడు. పదోతరగతి దాటలేకపోవడంతో తండ్రి చదువు ఆపుచేయించి దుకాణంలో కూర్చోమన్నాడు.,

రామారావుకి అదీ ఒకందుకు మంచిదే అనిపించింది. భీమారావు దుకాణంలో ఓ మూలగా కూర్చుని మందుల వ్యవహారం చూసుకొనేవాడు.





రామారావు తండ్రికి సహాయంగా కూర్చుని ఒక నెలరోజుల్లో మెలుకువలు పట్టేశాడు. వైద్యులిచ్చే మందు చీటీలని ఎలా చదవాలో తండ్రివద్దనుంచి సులువులు నేర్చుకొన్నాడు. ఎవరైనా వచ్చి తలనొప్పిగా, కాస్త జ్వరంగా ఉందంటే ఓ అమృతాంజనం సీసా, ఒక ఆరు పారాసిటమాల్ మాత్రలిచ్చేసి ఎలా ఎప్పుడెప్పుడు వాడాలో చెప్పి, ధర తీసుకొని పంపించేసేవాడు. ఒక ఏడాదిలో చిట్టి డాక్టర్ అని చాపకింద నీరులా పేరు సంపాదించేశాడు.

రామారావు ఓ దారిలో పడినందుకు భీమారావు ఎంతగానో సంతోషించాడు. అయితే ఆ సంతోషం అట్టే కాలం నిలవలేదు. డాక్టర్ల మందు చీటీలు లేకుండా స్వంతంగా కొనేవాళ్ళ దగ్గర్నించి, తను చెప్పిన మందులు కొనే పేదల వద్దనుంచి, మనిషి వాలకం చూసి, కొనే మందుల మొత్తం ధర చూసి, ఒకరుపాయి నుంచి అయిదు వరకూ సలహా రుసుము కింద తండ్రికి తెలియకుండా తీసుకొనేవాడు. అయితే ఓ రోజున అలాచేస్తూ తండ్రి కంటబడిపోయాడు. శతప్రతిశాతం నీతి మార్గాన నడిచేవారు ఎవరూ ఉండరు. ప్రతివారికీ కొన్ని హద్దులుంటాయి. ఆ హద్దుల లోపల చేసే పనులను వారు అవినీతిగా పరిగణింఛరు, ఆ హద్దులు దాటి ప్రవర్తించరు. రామరావు చేస్తున్న వ్యవహారం భీమారావుకి నచ్చలేదు. ఆ రాత్రి దుకాణం వెనుకనే ఉన్న తమ యింట్లో భీమారావు రామారావుని తిట్టిన తిట్టు తిట్టకుండా, చీవాట్లు పెట్టాడు.

"చీవాట్లు పెట్టి చిన్నాడి మనసును కష్టపెట్టకూరా, భీమా," అని తల్లి అడ్డుకొంది మనవడి పరిస్థితి గమనించి.

"ఏదో బాగుపడ్తున్నాడనుకొంటే

వీడిలా హద్దులు మీరి ప్రవర్తిస్తే ఏదో ఒకరోజు కొంపలు ములుగుతాయి. వీడిలా తయారవడానికి నువ్వూ, నాన్నా, మీరందరూ కారణం!” అని మరింతగా రెచ్చిపోయి, కొడుకు మీద మొదటిసారిగా చేయి చేసుకొన్నాడు.

అహం దెబ్బతిన్న రామారావు పదహారో సంవత్సరపు బుద్ధివికాసంతో ఆ అర్ధరాత్రి తల్లిదండ్రులపేరిట ఒక ఉత్తరం రాసిపెట్టి, మూడు జతల దుస్తులు సంఛీలో సర్దుకొని, తను పోగుచేసుకొని దాచుకొంటోన్న నగదు తీసుకొని, సెల్ ఫోన్ని చార్జర్తో సహా సంచీలో పెట్టుకొని ఇల్లు వదిలాడు.

ఆ రాత్రి ఇంటికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న రైల్వేస్టేషన్ వరకూ నడిచివెళ్లి, టికెట్ కొనుక్కుని, ఆగి ఉన్న విశాఖ వైపు పోయే బండి ఎక్కేశాడు. ఉదయం పదకొండింటికల్లా విశాఖ చేరాడు. స్టేషన్లో దిగిన తర్వాత కానీ తన లక్ష్యం ఏమిటన్నది గుర్తుకు రాలేదు. తన తొమ్మిదో తరగతి సహాధ్యాయుడు మురళి, అతని తండ్రికి బదిలీ అవడంతో విశాఖ వచ్చేశాడు. విశాఖ రైల్వేస్టేషన్కి దగ్గర్లోనే వాళ్ళ ఇల్లు. ఆవేళ ఆదివారం కాబట్టి, కాలేజీ ఉండదనే నమ్మకంతో, ఇంట్లోనే ఉంటాడన్న ఆశతో



ఇల్లు కనుక్కొని వెళ్ళాడు. మురళి తల్లిదండ్రులకి రామారావు కొత్త కాదు. “శ్రీకాకుళంలో నా మేనత్త ఉంది. మురళిని ఓ సారి చూద్దామనే ఇక్కడ దిగాను.” అని చెప్పాడు.

స్నానం అదీ చేసి, సుష్టుగా భోజనం చేసి, మేడమీద గదిలో మురళీతో కబుర్లు చెప్పి, ఓ గంట కునుకు తీసి, సాయంత్రం అయిదింటికి బయలుదేరి స్టేషన్ కి పోయి, టికెట్ కొనుక్కుని కలకత్తా పోయే ఓ ట్రైన్ జనరల్ బోగీలో ఎక్కేశాడు. టికెట్ లేకుండా ప్రయాణం చేసి పట్టుబడడం రామారావుకి ఇష్టం లేకపోయింది. మర్నాడుదయం పదకొండింటికి హౌరా చేరుకొన్నాడు. కనుక్కొంటూ రెండు బస్సులు మారి, స్వామి వివేకానంద నెలకొల్పిన బేలూరు రామకృష్ణ మఠానికి పోయాడు. అక్కడ మఠంలో ఆ దినానికి ఆఖరి పంక్తి భోజనం చేశాడు. అక్కణ్ణుంచి మరపడవ మీద గంగను దాటి, దక్షిణేశ్వర్ కాళీమాత ఆలయానికి వెళ్ళాడు. భద్రతాదళం వారు పరిశీలించిన సంచీని, సెల్ ఫోన్ని సామాన్ల విడిదిలో ఉంచి, టోకెన్ తీసుకొని కాళీ మాతను దర్శించుకొన్నాడు. రామకృష్ణ పరమహంస ధ్యానం చేసుకొనే గదిని చూశాడు. గదిలో ప్రవేశించగానే ఏదో తెలియని ప్రశాంతత కలగసాగింది. ‘త్వరగా బయటకి వెళ్ళండి’ అన్న గద్దింపులతో బయటకి కదిలాడు. చీకటి పడుతోంది. ఎక్కడికి వెళ్ళాలో తెలియదు. సంచీ తీసుకొని ఆలయ ప్రాంగణం బయట అడుగు పెట్టాడు. అక్కడ



జనాలు గుమిగూడని ఓ టీబడ్డీలో టీ తాగాడు.

టి దుకాణం యజమాని దాదా వయో వృద్ధుడు. రామారావు వాలకం గమనించి, కబుర్లు చెబుతూ చరిత్ర లాగాడు. రామారావు తన చరిత్ర చెప్పి, ఒక్కసారిగా ఇంటిమీద బెంగ మనసులోకి దూరడంతో బావురుమన్నాడు. దాదా సముదాయించాడు. "మగాడన్న తర్వాత స్వతంత్రంగా జీవితంలో నిలదొక్కుకోవాలి. నా భార్య పోయింది. నన్ను నా కొడుకులు, కోడళ్ళు తరిమివేశారు. యిక్కడికొచ్చి కాళీమాత గుడిబయట టీబడ్డీ నడుపుతూ గత ఇరవై సంవత్సరాలుగా జీవిస్తున్నాను. నువ్వు నీ తండ్రి తిట్టినందుకు అలిగి స్వతంత్రంగానే బయటకి అడుగు పెట్టావు. ఒకసారి బయట అడుగు పెట్టావు కాబట్టి, నువ్వు నువ్వుగా ఎదిగిన తర్వాతనే తిరిగి ఇంట్లో అడుగు పెట్టు. అయితే నీ తల్లిదండ్రుల మనసు దుఃఖపడకుండా, ఊరట కలిగించేలా ఓ ఉత్తరం రాసి పడేస్తో ఉండు. చిరునామా రాస్తే వెదికి తీసుకుపోతారు. అందుకని చిరునామా రాయకు. నాకు తెలిసినవాడు నెలకోసారి ఇనపరద్దీ కొనడానికి ఖర్గ పూర్ వెడ్తాడు. ఉత్తరం అతనికిస్తే అక్కణ్ణుంచి పోస్ట్ చేస్తాడు. కాదంటావా, ఇప్పుడే వెనక్కి తిరిగి వెళ్లిపో. ఇందులో అవమానమేమీ ఉండదు!"

రామారావు ఆలోచనలో పడ్డాడు. ఆ తర్వాత ధైర్యం కూడదీసుకొని అన్నాడు. "దాదా, ఇంటికి వెళ్ళడం ఇష్టం లేదు. ఎక్కడికి వెళ్ళాలో తెలియటల్లేదు. నా దగ్గర ఇప్పుడు అయిదువందలు మాత్రమే ఉన్నాయి. టికెట్ లేకుండా ప్రయాణం చేసి పట్టుబడడం నాకిష్టం లేదు. కడుపు కూడా నిండాలిగా? "

"ఈ వీధి చివర ఓ డాక్టరున్నాడు. పేరు గంగూలీ. సైన్యంలో డాక్టరుగా చేరిన మరు సంవత్సరంలోనే, కార్గిల్ యుద్ధంలో మన సైనికుల శిబిరంలో గా-

యపడినవారికి చికిత్సలు చేస్తున్న సమయంలో బాంబు పడి, గాయపడి కాలు పోగొట్టుకొన్నాడు. పెళ్లీ పెటాకులూ ఏమి లేవు. ఇక్కడకువచ్చి ప్రాక్టీసు చేస్తూ, అన్నీ తానే అయి మందుల దుకాణం కూడా నడుపుతాడు. దగ్గరలో ఉన్న స్థానికులు, కాళీ మాతను దర్శించుకోడానికి వచ్చే వందల భక్తుల్లో అనుకోకుండా అనారోగ్యం పాలైనవారు-గంగూలీడాక్టరు వద్దకు వస్తూ ఉంటారు. వారిని చూసి మందులిచ్చి జాగ్రత్తలు చెబ్తాడు. పద, పరిచయం చేస్తాను. నీకు మందుల విషయంలో అనుభవం ఉంది కాబట్టి ఏదైనా తోవ చూపిస్తాడు1" అనుకోని ఈ మలుపు రామారావు ఊహించలేకపోయాడు. దాదా బెంగాలీలో గంగూలీతో మాట్లాడాడు. గంగూలీ రామారావును దీక్షగా చూశాడు. "దాదా చెబ్తున్నాడు కాబట్టి నువ్వు నా దగ్గరే ఉందువు కాని. షాపు వెనక రెండు గదులున్నాయి. ఒక దాంట్లో నేనుంటాను. మరొక దాంట్లో వంటా అవీ చేసుకొంటాను. నువ్వు వెనకనున్న వసారాలో పడుకోవచ్చు. నీకు వంటేమైనా వచ్చునా?"

"ఏదో కొద్దిగా వచ్చును. అయితే ఓ వారం రోజుల్లో మీ వంటలు తెలుసుకోవడం కష్టమేమీ కాదనుకొంటాను. కానీ ఒక ఇబ్బంది సార్! నేను మాంసాహారిని కాదు. అందుకని చేపలూ అవీ తరిగి-కూరలూ, పులుసులూ చెయ్యమంటే నాకు కుదరదు!"

"అవి నేను ఏనాడో వదిలేశాను. మీ దక్షిణాది వంటలు నాకు నచ్చుతాయి."

"ఎప్పట్నుంచి మీ కొలువులో చేరమంటారు?"

"ఈ క్షణం నుంచే!"

అనతి కాలంలోనే రామారావు గంగూలీకి ఆప్తుడైపోయాడు. బెంగాలీ నేర్చుకొన్నాడు. గంగూలీ రామారావుకి వైద్యం గురించి ఎన్నో సంగతులు బోధించాడు. మందుల గురించి, వాటి పార్శ్వదుష్ఫలితాల గురించి చెప్పి, స్వంత వైద్యంలోగల ప్రమాదాలను వివరించాడు. గాయాలకి కట్లు కట్టడంలోని సులువులు నేర్పాడు. ఏడాదిలోగా రామారావు పట్టాలేని వైద్యుడిగా మారిపోయాడు. ఇంటిమీద బెంగ ముసురుకొని వచ్చినప్పుడు ఆలయానికి పోయి కాళీమాతను దర్శించుకొనేవాడు. గంగూలీ రామారావు స్వంతఖర్చుల కోసం నెలకి కొంత సొమ్ము ఇచ్చేవాడు. రామారావు టీ బడ్డీ దాదాని ప్రతిరోజూ వెళ్ళి పలకరించేవాడు. అతని ఆరోగ్యస్థితిని గురించి పరామర్శించి మందులిచ్చేవాడు. ఎప్పుడైనా తను చేసిన వంటకాల్ని అందించేవాడు.

ఆ సరికి చీనీ దేశంలో అవతరించిన ఆకుపచ్చ కణభూతం చాపకింది నీరులా ప్రపంచాన్నంతా చుట్టేసింది. ప్రథమ ప్రయత్నంగా అన్నిదేశాలకు ముందుగా, మన ప్రభుత్వం గృహనిర్బంధం అమలు పరిచింది. సంస్థలు, దుకాణాలు, పరిశ్రమలు, రవాణా సౌకర్యాలూ మూతబడ్డంతో ఉద్యోగులు, శ్రామికులూ, కార్మికులు రోడ్డున పడ్డారు. మరణభయం వ్యక్తిగతం నుంచి సామూహికంగా ప్రబలింది. ఆ చచ్చే చావేదో తమ గడ్డలో, తమ వారి మధ్య చావడం మంచిదనే మనస్తత్వంతో, వలస జనాలు ఆందోళనకరమైన పరిస్థితులు కల్పించారు. ప్రయాణ సాధనాలు లేక కాలి నడకన వందలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న స్వగ్రామాలకు దారి పట్టారు.

గంగూలీ రామారావుతో అన్నాడు. "రామ్! రెండు రోజుల్లో కోల్కతా నుంచి చెన్నై ప్రత్యేక రైలు బయలుదేరబోతోంది.. కాళీమాత దర్శనం కోసం వచ్చిన భక్తుల్ని ఆలయాధికారులు తిరిగి పంపే యోచనలో ఉన్నారు. వారి

జాబితాలో నీ పేరు జమ చేయిస్తాను. నువ్వు నీ తల్లిదండ్రులవద్దకు చేరుకోవడం మంచిది."

"అక్కడ నా వాళ్లు ఏకాకులు కాదు. స్థానికులు కాబట్టి ఇబ్బంది ఉండదు. మిమ్మల్నీ, దాదాని వదిలి వెళ్ళడం నాకిష్టం లేదు. నేనిక్కడే ఉంటాను," రామారావు దృఢనిశ్చయంతో అన్నాడు.

చీనా వాడు తెలిసో, తెలియకో వదిలిన కరోనాస్త్రంతో ప్రపంచమంతా అట్టుడికిపోయింది. అవకాశం దొరికిందికదాని అరడజను వైద్యపట్టాలున్న ఉన్న ఇంగ్లీషు మందుల వైద్యుల మొదలు, ఆయుర్వేద భిషక్కులు, హోమియోపతి వైద్యులు, యోగాసనాలు వేసే బాబాలు, దేహ సౌందర్యాన్ని పొందుపరచుకొనే సాధనంగా యోగాసనాల ప్రసారాలు కొనసాగించే చలనచిత్ర నాయికలూ, పదవీ విరమణలు చేసిన ఉద్యోగులూ, రాజకీయ నాయకులూ-ఒకరనేమిటి ఎందరో- ఎవరికి తోచిన సలహాలు వారిచ్చేశారు. వ్యంగ్య చిత్రకారులు బొమ్మలు వేసేశారు. అమ్మలక్కల మీద అర్థంపర్థం లేని హాస్యోక్తులు సృష్టించేశారు. మరోపక్క వార్తాప్రపంచం రోగవ్యాప్తిని గురించి, రోగం నుంచి కోలుకొన్న వారి గురించి, మరణించిన



వారిని కర్మకాండలు లేకుండా కైలాసభూములకు తరలించండం గురించి ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా, జిల్లావ్యాప్తంగా, తాలూకావ్యాప్తంగా గణాంకాలు గుమ్మరిస్తూ, పేజీలకు పేజీలు నింపేసి, ప్రభుత్వం మీద దండెత్తడమే ధ్యేయంగా పెట్టుకొంది. ప్రసారమాధ్యమం కూడా అదే మార్గం పట్టింది. ఇక వాట్సాప్ చిరువార్తలు కోటానుకోట్ల జనాల దృష్టినీ, చేతుల్నీ కట్టి పారేసాయి. రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒక మూల కోవిడ్ రాక్షసి జనాల్ని మింగేస్తోన్నా, తమ తమ రాష్ట్రాలలో బాల్చీ తన్నేసినవారి శాతం స్వల్పమంటూ స్వంత బాజాలు వాయించేసుకొన్నారు. ఈ శాతమనేది ఒక మాయదారి సంఖ్య.

ప్రభుత్వం జనచలనాలకి, సంచారాలకీ, సమావేశాలకీ సంకెళ్ళు వేయడంతో కరోనా మహమ్మారిని కొంత నియంత్రణలోకి తెచ్చినా, ఆర్థికవ్యవస్థ కుప్పకూలడంతో, కొన్ని నిర్బంధాలని ఎత్తివేసి, ఎన్నో జాగ్రత్తపరమైన ఆరోగ్యసూత్రాలని వల్లించినా, చెప్పించినా, ప్రజల్లో క్రమశిక్షణ లేని కారణంగా పదులు, వందలు, వేలు, దాటి రోగవ్యాప్తి లక్షల్లోకి వెళ్లిపోయింది. మరణాల సంఖ్య వెన్నంటింది.

వలస కార్మికులు తమ ప్రాంతాలకు చచ్చిచెడి ఏవిధంగా చేరినా, ఆ గ్రామాల వాస్తవ్యులు వారిని గ్రామాలలోకి అనుమతించక పొలిమేరల బయటనే ఉంచేశారు. మరణభయం మనుషుల మనస్తత్వాలని ఎలా మార్చేస్తుందో ఆలోచించేవారికే అవగతమౌతుంది.

దక్షిణేశ్వర్ వచ్చిన చాలామంది భక్తులకు కరోనా కాటు వెయ్యడంతో రైళ్లలో ప్రవేశానుమతి లభించ లేదు. స్థానికులు కూడా మంచాలు పట్టసాగారు. ఆలయాధికారులు ప్రభుత్వానికి వత్తాసుగా, అమ్మ ప్రాంగణానానికి అనుకొని ఉన్న మైదానంలో గుడారాలు వేసి, ఏర్పాటు చేయగలిగినన్ని పడకలు ఏర్పాటు చేశారు. గుడారాలకి అధికారక వైద్యబృందాలు అతి తక్కువగా ఉండడంతో, గంగూలీ తన డాక్టరు పట్టా, పూర్వ సైనిక అనుభవాల ఆసరాతో, తామిరువురికీ రక్షక కవచ దుస్తుల్ని ఏర్పాటు చేసి రంగంలోకి దిగాడు.

"నువ్వు పదిహేడు సంవత్సరాలు నిండిన కుర్రవాడివి. ఇప్పటికే ఓ సాహసవంతమైన నిర్ణయం తీసుకొన్నావు. ఈ హద్దు దాటి నువ్వు రావడం మంచిది కాదు. ఆలయాధికారులు టోకు మందుల సంస్థనుంచి మన దుకాణానికి సరఫరా ఆగని మందుల ఏర్పాటు చేశారు. నువ్వు యిక్కడే షాపులో కూర్చుని మందుల వితరణ చెయ్యి. ఇదమిత్థమైన ఔషధాలు లేకపోయినా, రోగలక్షణాలైన జ్వరమూ, ఒంటినెప్పులూ, గొంతు నొప్పులుకి వాడే మందులు యివ్వు. ఆవిరి పెట్టుకోమని చెప్పు. శారదామాత ట్రస్ట్ పదివేల మాస్క్ లు ఈ సాయంత్రానికల్లా అందజేస్తోంది. మందులకోసం వచ్చిన వారికల్లా వాటిని ఉచితంగా యిచ్చి వాడమని చెప్పు. ఇన్ఫ్రా రెడ్ థెర్మోమీటర్ తో నుదుట టెంపరేచర్ చూడు. రుచీ, వాసనా ఉందాని అడుగు. ఏమాత్రం అనుమానం వచ్చినా నాతో మొబైల్ లో మాట్లాడు. చీటీలు రాసి, మన దుకాణం ముద్రవేసి శిబిరానికి పంపించు. నువ్వు మాత్రం భద్రతా కవచ దుస్తులను విడనాడకు."

సమయం గడుస్తోంది. నిబంధనలు సడలి ఆర్థికసంక్షోభంనుంచి రాష్ట్రాలూ, దేశమూ బయటపడి పుంజుకొంటున్నాయి. క్రమశిక్షణ పాటించని జనావళి తిరిగి రోగవ్యాప్తికి దోహదమైంది. శిబిరాలు క్రిక్కిరిసి పోయాయి.

"సర్! దాదా జ్వరంగా ఉందంటూ వచ్చాడు. గొంతు నొప్పిగా ఉందని కూడా చెప్పాడు. మందులిచ్చి పంపాను." రామారావు గంగూలీకి ఫోన్ చేశాడు.

"సరే, నేను దాదాకి పరీక్షలు చేయించి ఏ సంగతి చెప్తాను."

ఆ సాయంత్రం గంగూలీ కబురు చెప్పాడు. దాదాని శిబిరంలో చేర్పించాల్సి వచ్చిందని.

కరోనా సంద్రపు పోటులో యిరవై రోజులు బాధపడి దాదా కాళీమాత సన్నిధిని చేరాడు. గంగూలీ రామారావుకు కబురు తీసుకువచ్చి, విశ్రాంతి కోసం నడుము వాల్చాడు. నియమాల ప్రకారం మమ్మీలా తెల్లవస్త్రంతో చుట్టబడ్డ దాదా పార్థివశరీరం మరో నాలుగు మృతదేహాలతో ఒక చిన్న లారీలో కైలాసభూమి చేరుకొంది. రామారావు గంగూలీ అనుమతి తీసుకొని సైకిలు మీద కైలాస భూమి చేరుకొన్నాడు. కైలాసభూమిలో యంత్ర సహాయంతో తవ్విన గోతులు చాలా సిద్ధంగా ఉన్నాయి. ఆ సమయానికి అక్కడ హడావుడేమీ లేదు. రెండుమూడు చితిలు దూరంగా పేర్చి ఉన్నాయి. రామారావు కాటికాపర్నీ, పురపాలకసంఘ ఉద్యోగుల్నీ బతిమాలుకొన్నాడు. తన వద్దనున్న వెయ్యిరూపాయలూ సమర్పించు కొన్నాడు. యంత్రచోదకుడు దాదా శరీరాన్ని ఒక పేర్చిన చితిమీద ఉంచాడు. ఏవిధమైన రక్తసంబంధం లేకపోయినా, ఏవిధమైన సంప్రదాయ రీతులు పాటించలేకపోయినా కాటికాపరి సహాయంతో రామారావు మంత్రరహితమైన పద్ధతులు పాటించి దాదా చితికి నిప్పంటించాడు.

***

# కార్తీకం - ఆధ్యాత్మిక దివ్యానుభూతి



కొత్త రామానందం

**“న కార్తీక నమో మాస: న చ దేవ కేశవత్పరమ్ ..న చ వేద సమం శాస్త్రం న తీర్థం గంగాయ స్సమమ్!!!”**



కార్తీకమాసానికి సమానమైన మాసం లేదు. విష్ణు దేవునికి సమానమైన దేవుడు లేడు. వేదముతో సమానమైన శాస్త్రము లేదు. గంగతో సమానమైన తీర్థం లేదని భావం.

స్కాంద పురాణంలోని విశేషాలను వశిష్టుడు జనక మహారాజుకు వివరించాడు. పద్మపురాణంలో ఉన్న విషయాలను సాక్షాత్తూ శ్రీకృష్ణుడే సత్యభామకు తెలియజేశాడు. ఆ రెండిరటి కలయికతో కార్తీక పురాణం ఏర్పడిరది. శివకేశవులిరువురికి ప్రీతికరమైన కార్తీక మాసంలో ఉదయం స్నానం, జపం, దీపదానం, ఉపవాసం, వన భోజన నియమాలు పెద్దలకు ఆరోగ్యాన్ని, పిల్లలకు పండుగ వా-

తావరణాన్ని తెచ్చిపెడతాయి. భాద్రపదంలో గణపతి, ఆశ్వీయుజంలో అమ్మవారు, మార్గశిరంలో శ్రీహరి ఒక్కొక్కరు మాత్రమే ప్రధాన పూజ్యులు. అయితే ఈ మాసంలో మాత్రం శివ కేశవలిద్దరూ పూజనీయులని చెబుతుంది. కార్తీకమాసానికి దామోదర మాసం అనే పేరు కూడా ఉంది. ఈ మాసంలో శ్రీమన్నారాయణుడు యోగనిద్ర నుంచి మేల్కొంటారు. ఉత్థాన ఏకాదశి, ద్వాదశి స్వామికి ప్రీతికరమైన తిథులు. శివునికి ఈ కార్తీక మాసం లోని సోమవారాలు, పౌర్ణమి ముఖ్యమైనవి. కృత్తికా నక్షత్రం షణ్ముఖిడికి ప్రీతి. సూర్యుడు తులారాశిలో ఉండే కార్తీకంలో ఆవు గిట్టలు దిగిన గుంటల్లోని నీటిలో కూడా శ్రీమహావిష్ణువు ఉంటాడు. ఆ సమయంలో హంసోదక స్నానం చేయమంటున్నారు. శరదృతువులో సూర్యోదయానికి ముందు హంసమండలానికి సమీపంలో అగస్త్య నక్షత్రం ఉదయిస్తుంది. ఈ పావన కార్తీకంలో ఏమేమి ఆచరించాలి.



**'స్నానం దీపంచ దానంచ శంభో: బిల్వార్చనం తథా దాత్రీం ఛాయం సమా శిత్య వన భోజనమాచరేత్.'**

(1) నిర్దిష్ట కాలంలో సూర్యోదయం ముందే స్నానం చేయాలి.

(2) ఇరు సంధ్యలలోనూ దీపాలు వెలిగించాలి.

(3) శక్త్యానుసారం దానాలు చేయాలి.

(4) శివ కేశవులకు మారేడు దళాలతో పూజించాలి.

(5) ఉసిరి చెట్టు కింద వనభోజనాలు చేయాలి. భక్తిశ్రద్ధలతో ఈ నియమాలను ఆచరిస్తే వారి వారి జపతపాలు అక్షయమైన ఫలితాలు ఇస్తాయని పురాణాలు చెబుతున్నాయి.

1.సూర్యోదయంలోగా స్నానం: తెల్లవారుజామున సూర్యోదయం లోగా స్నానం చేస్తే రక్త ప్రసరణ సాఫీగా ఉంటుంది. శరదృతువులో నదీ ప్రవాహంలో ఓషధుల సారం ఉంటుంది. చీకటి ఉండగానే ఉషః కాలం లో అంటే సూర్యోదయానికి పదిహేను నిమిషాల్లో ముందు స్నానం చేస్తే దేహం కాంతివంతంగా మారి బద్ధకం పోతుంది. మెదడు చురుకుగా పనిచేస్తుంది. "నిర్విఘ్నం కురుమే దేవ దామోదర నమోస్తుతే" అని సంకల్పం చెప్పుకొని ప్రవాహానికి ఎదురుగాను, వాలుగానూ "తులారాశింగతే సూర్యే గంగా త్రైలోక్య పావనీ, సర్వత్ర ద్రవ రూపేణా సంపూర్ణ భవేత్తదా" అనే మంత్రా-



న్ని త్రికరణ శుద్ధితో జపించి స్నానం చేయాలి. స్నానానంతరం మూడు దోసిళ్ళ నీరు తీరానికి చల్లి, తీరం చేరి తర్పణం విడవాలి. సూర్య భగవానుడికి అర్ఘ్యం చాలా ముఖ్యం. ఓం ప్రభాకరాయనమః, ఓం దివాకరాయ నమః, ఓం భాస్కరాయ నమః, ఓం అచ్యుతాయ నమః, ఓం నమో గోవిందాయనమః అనే నామాలు ఉచ్చరిస్తూ అర్ఘ్యం ఇవ్వడం ఉత్తమం. కట్టుబట్టల కొనలను నీరు కారెలా పిండాలి. దీన్ని "యక్ష తర్పణం" అని అంటారు. కార్తీకమాసంలో 30 రోజులలో అన్ని నదులు, బావులు, కాలువలు ఊటబావుల్లో గంగా నది అంతర్లీనంగా ప్రవహిస్తుందని భక్తజనుల విశ్వాసం. అందుకే ఈ మాసం స్నానానికి ప్రాశస్త్యం. ఇందువల్ల మానసిక శారీరక రుగ్మతలన్నీ నశిస్తాయి. పరిపూర్ణ ఆరోగ్యం కలుగుతుంది. ఆయుష్షు పెరుగుతుంది. బ్రహ్మీ ముహూర్తంలో చలి ఎక్కువగా ఉన్నా లేచి స్నానం చేస్తుంటే మనలను కాపాడే దైవం- శివుడు. 'శివ' అంటే మంగళ కరుడు అని అర్థం. మన ప్రాణం మంగళకరంగా ఉండాలని 'శివ' 'శివా' అంటున్నాము. అలా స్మరిస్తూ "సర్వ పాపై: ప్రముచ్యతే" అంటూ విష్ణు, శివ, గంగ, సూర్య దేవతలను స్మరించి స్నానం చేస్తే అన్ని పాపములనుండి విముక్తుడౌతాడని శాస్త్రోక్తి.

స్నానానంతరం అశ్వత్థ వృక్షం క్రింద కూర్చొని దైవ పరమైన ధ్యానం చేయటమో లేక పురాణ గ్రంథ పఠనమో, శ్రవణమో ఉత్తమం అని చెబుతుంటారు. అశ్వత్థం విష్ణు రూపం. వట వృక్షం రుద్రరూపం. పలాశ వృక్షం బ్రహ్మ రూపం. అశ్వద్ధాన్ని ఆచరించి ఉండమని విష్ణుమూర్తి వారు లక్ష్మీదేవిని ఆదేశించాడంటారు. వైద్య పరంగా చూసినా రావి చెట్టు శీతల గుణం కలిగి ఉంది. అందువల్ల పైత్య దోషాన్ని నివారిస్తుంది.

కార్తీక దీపాలు:



కార్తీకమాసంలో ఇరు సంధ్యలలోనూ ఆవు నెయ్యితో దీపాన్ని వెలిగిస్తే ఆరోగ్యానికి మంచిది. ఆవు నెయ్యి సూర్య సంబంధితం, జ్ఞాన వృద్ధి దాయకం. కార్తీకంలో నిత్యం దీపం వెలిగించాలి. రాత్రి చేసిన పాపాలు ఉదయం దీపం వల్ల పగటిపూట చేసిన పాపాలు రాత్రి వెలిగించిన దీపం వల్ల నశిస్తాయి. ఆవు నెయ్యి, నూనె కలిపి దీపం వెలిగిస్తే మహా పాపం అంటారు. ఆవునేతి దీపమే సర్వ శ్రేష్టం. నువ్వుల నూనె దీపం మధ్యమం. ఇతర నూనెల దీపం అధమం. ఆముదం దీపం అధమాధమం అంటున్నది ఋషి వాక్యం. ప్రత్తి దారపువత్తులతో దీపం వెలిగిస్తే దుఃఖం తొలగి కుటుంబ శాంతి చేకూరును. తడి బట్టలతో దీపం వెలిగించరాదు. దీపం వెలిగించడం హైందవ సాంప్రదాయం. దీపం అనేది సూర్యుని నుంచి సంభవమైనదన్నారు. అగ్ని సూర్యునికి సంకేతం- దీపం. కార్తీక మాసం లో వెలిగించే దీపం ఇంట్లోని అరిష్టాలను మటుమాయం చేస్తుంది. అపమృత్యు దోషం తొలగిపోతుంది. ఎక్కడ దీపాలు రెండు పూటలా వెలుగుతుంటాయో అక్కడ లక్ష్మీదేవి కొలువై ఉంటుంది. మన శరీరంలోని పరంజ్యోతి తెలుసుకునేందుకు ఆధారభూతమైనది` బయట మనం వెలిగించే దీపం, ఈ దీప సహాయంతో లోపలి దీపాన్ని తెలుసుకోవాలి అంటే బయట దీపాన్ని గురువుగా భావించాలి. పూజాగృహంలో దీపం వెలి

గించి, ఆ దీపకాంతిలో పరమాత్మ పాదాలను దర్శించాలి అని కొందరు సలహా ఇస్తుంటారు. దీప పాత్రలుగా వెండి బంగారు కుందులూ కర్ర, ఇనుము, ఇత్తడి, రాగి కుందులూ, మట్టి ప్రమిద, కొబ్బరి చిప్ప వగైరా పాత్రలు ప్రముఖమైనవి. హిందువులు ఇంటి సింహద్వారానికి ఇరువైపులా అలంకరించి పెడతారు. తులసి కోట వద్ద నందా దీపం వెలిగిస్తే శివ కేశవులు సంతృప్తులై కైవల్యాన్ని ప్రసాదిస్తారు. దేవాలయాల్లో ధ్వజస్తంభం లేదా అచ్చుటి తులసి కోట ముంగిట వెలిగిస్తారు. మనలోని నిరాశ, అజ్ఞానం, అహంకారం మటుమాయమై పోయి జ్ఞానకాంతి ప్రవహించాలి అని దీపారాధన చేస్తున్నప్పుడు సంకల్పం చెప్పుకోవాలి. దీపారాధన క్రమంగా మనలోని జ్ఞానాన్ని వికసింపజేస్తుంది. జీవునికి మంచి గతులు లభిస్తాయి. పుణ్య లోకాలు సిద్ధిస్తాయి. ద్వాదశి, చతుర్దశి, పూర్ణిమ రోజులలో అయినా దీపం వెలిగిస్తే వైకుంఠ ప్రాప్తి కలుగుతుంది. సాయంత్రం శివాలయంలో దీపం వెలిగిస్తే అనంత పుణ్యం లభిస్తుంది.



పుణ్యక్షేత్రాల్లో ఎప్పుడైనా వెలిగించవచ్చును. చాలామంది పూర్ణిమి రోజున 365 వత్తులు ఉన్న గుత్తి దీపాన్ని వెలిగించి పాప విముక్తులవుతారు. మనకున్న తిథులు 15. నెలకు 30 తిథులు. నెలలు మొత్తం 12. అనగా రోజుకు ఒకటి చొప్పున 360 ఒత్తులు సంవత్సరానికి సంకేతంగా నిలుస్తాయి.

ఈ నెలలో దీపం వెలిగించినా, దీపాన్ని కాపాడినా చాలా మంచి ఫలితాలు లభిస్తాయి. దీపాలుఎక్కువగావెలిగించుకోవటం ద్వారా వాతావరణాన్ని శుభ్రపరుచుకోవచ్చును. "అయం దీపం అమృతం మర్త్యేషు ఇదం జ్యోతి అమృతం మర్త్యేషు" అగ్నికి సూర్యునికి సంకేతమైన పరమ పవిత్రమగు, దీపానికి విలువనివ్వడం జరిగింది. దీపం పవిత్రతకు చిహ్నం. ముక్తిదాయకమైంది కూడా. ద్వీప జ్యోతిని "జ్యోతిషాం జ్యోతిరుత్తమం" అని అంటారు. దీప దానం వల్ల చేయడంవల్ల కలిగే ఫలితాలు: కార్తీకమాసంలో దీపదానం ఉత్తమ ఫలితాన్నిస్తుంది.

"సర్వజ్ఞానప్రదం దీపం,
సర్వ సంపత్ సుఖావహం
దీప దానం ప్రదాస్యామి
శాంతిరస్తు సుధామమ"

అని స్తోత్రం పఠిస్తూ దీపదానం చేయమంటున్నారు. కార్తీకమాసంలో చేసే దీప దానమే అన్నింటికంటే శ్రేష్ఠమైనది. దీనిని పుణ్యక్షేత్రాలలో ఆచరించడం శ్రేష్టం. ఇంటి వద్దనైనా చేయవచ్చు. దీప దానం చేయడానికి ముందు ఓ వెండి పళ్లెంలో లేదా ఓ రాగిపళ్ళెంలో బియ్యం పోసి మూడు వెండి కుందులను ఉంచాలి. దానిలో ఆవు నెయ్యితో దీపాలు వెలిగించాలి. మూడు దీపాలలోనూ పత్తితో చేసిన వత్తులతో పాటు బంగారం లేదా వెండితో చేసిన పుల్లలను దీపపు వత్తులుగా

చేసి ఉంచాలి. ఆ మూడు వెండి ప్రమిదలు చుట్టూ ఏడు ఉసిరకాయలను ఉంచాలి. వాటిపైన ఆవునేతితో తడిపిన నిలువు వత్తులను వెలిగించాలి. రాగి వగైరాలకు బదులుగా దక్షిణ కూడా ఇవ్వవచ్చు. దీపదానం స్వీకరించే వ్యక్తి కాళ్లు కడిగి తిలకంతో అలంకరించాలి. సంకల్పం చెప్పి దక్షిణ పూర్వకంగా ఆ పళ్ళాన్ని దానం చేయాలి. దీపదానం ముత్తైదువుకు కూడా ఇవ్వవచ్చు. స్వీకరించేవారు దొరకని పక్షంలో ఏదైనా ఆలయంలో స్వామి సన్నిధానంలో లేదా ధ్వజస్తంభం దగ్గర దీపాలు వెలిగించాలి. దీపదానం చేస్తే చక్కటి సంతానం, సంపద, ఉద్యోగం, ఉన్నత పదవి, పాప విముక్తి, జన్మరాహిత్యం, ఈశ్వర సాయుజ్యం లభిస్తాయి. దీపదాన ఫలితాన్ని అందించేందుకు దేవగణాలు ఎల్లవేళలా సిద్ధపడి ఉంటారని పురాణాలు చెబుతున్నాయి.

**కార్తీకంలో అభిషేకాలు ఉపవాసాలు:**

కార్తీకమాసంలో సోమవారాలు ఉపవాసాలు చేస్తూ పంచామృతాలతో పరమేశ్వరునికి అభిషేకం చేయడం వల్ల విశేష ఫలితం లభిస్తుంది. కా-



ర్తీకమాసంలో కమలాక్షుడైన శ్రీహరిని కమలాలతో పూజిస్తే వారికి పునర్జన్మ ఉండదు. బిల్వ పత్రాలతో శివుని లేక కేశవుని పూజిస్తే వారు అనుగ్రహిస్తారు.

"త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం చ త్రియాయుధం
త్రి జన్మ పాప సంహారం ఏక బిల్వం శివార్పణం"

మూడు ఆకులతో ఉండే మారేడు దళంలో మూడుగా మన ధర్మంలో చెప్పే విశిష్టతలన్నీ ఉంటాయి. సత్త్వము, రజస్సు, తమస్సు అనేవి మహేశ్వరునికి మూడు కన్నులు. యముడిని కూడా దండిరచ గల ఆయన త్రిశూలానికి కూడా మూడు మొనలు ఉంటాయి. గత, అగత, అగామి మూడు జన్మలు. ఇలా ఏర్పడే మూడు జన్మలు పాపాలను సంహరించగల శక్తి మారేడు దళానికి ఉంది. వేద ధర్మం అఖండం. బిల్వం కూడా మూడు ఆకులుగా కనిపిస్తుంది కానీ మొత్తంగా ఏక బిల్వమే. బిల్వ పత్రాన్ని బొటనవేలు, మధ్యవేలు, ఉంగరం వేలుతో పట్టుకొని హృదయానికి చూపించుకొని, శివలింగానికి సమర్పించాలి. ఇలా చేయడం వల్ల మనసు సాత్త్వికమవుతుంది. మారేడు చెట్టును తాకినా, చూసినా పాపాలన్నీ నశింపచేస్తుంది. ఈ చెట్టు గాలి, స్పర్శ, బిల్వదళ, ఫల భక్షణం సంతానయోగ్యతను కలిగిస్తుంది. ఎన్నో అనారోగ్యాలను పోగొట్టి మహా విష్ణువు వలె మారేడు కాపాడుతుంది. మారేడు చెట్టు మూలం బ్రహ్మ స్వరూపం, కాండం

విష్ణు రూపం, పై కొమ్మలు శివ రూపం. ఒక బిల్వ దళం శివార్పణం. రుద్రాభిషేకం అంటే శివుడికి మహా ప్రీతి.

ఏకాదశ రుద్రాభిషేకం శివారాధనలో సుప్రసిద్ధ విధానం. ఏకాదశ అనువాకాలు గల నమక పాఠాన్ని ఓసారి చెప్పి చమకంలోని అనువాకాన్ని చెప్పాలి. ఇలా పదకొండుసార్లు నమకాన్ని, ఒక్కసారి చమక అనువాకాన్ని అంటే మొత్తం పదకొండు చమక అనువాకాలను మేళవించి చెబుతారు. ఆ తర్వాత శివలింగాన్ని సర్వాలంకార యుక్తముగా తీర్చి దిద్ది పున: పూజ పిదప నీరాజనం మహానివేదన గావించి 'శివ' అంటూ ఆర్తిగా పిలిస్తే తాను ఎదురొచ్చి వరాలు గుప్పిస్తాడు.

ఉపవాసంతో చైతన్యం

చాలామంది ఈ నెలలో ఉపవాసాలు చేస్తుంటారు. ఉపవాసం వల్ల జీర్ణక్రియ వ్యవస్థ మెరుగుపడుతుంది. ఊబకాయం తగ్గుతుంది. శరీరంలో అన్ని అవయవాలు చైతన్యవంతంగా పనిచేస్తాయి. అన్నానికి బదులు పండ్లు తినడం వల్ల శరీరానికి కావాల్సిన ప్రోటీన్లు విటమిన్లు అందుతాయి. శివ భక్తులు కార్తీక



సోమవారం లింగార్చన పూజ ఉపవాసం చేస్తే శివానుగ్రహాన్ని పొందుతారు. కార్తీకంలో వచ్చే సోమవారాలన్నీ నియమంగా పాటిస్తే సోమవారవ్రతమవుతుంది. అది శివునికి ప్రీతి పాత్రం. కార్తీక సోమవారం ఉపవాసం చేసిన వారు స్త్రీలు, పురుషులు అందరు నక్షత్ర దర్శనం చేసి భుజిస్తారు. అప్పటివరకు ఉండలేని వారు తన నీడ రెట్టింపు అయితే చాలు భుజించవచ్చు. దానిని 'ఛాయనక్తం' అంటారు. తమకు తాము భోజనం కోసం ప్రయత్నించకుండా ఎవరైనా పిలిచి భోజనం పెడితే తినవచ్చును దీన్నే 'అయాచితం'

అంటారు. కార్తీక సోమవారంనాడు శక్తిమేరకు శివారాధన కొనసాగించాలి. నక్త వ్రతం అంటే ఒంటి పొద్దు భోజనం చేయడం ఆచారంగా వస్తుంది. పగలంతా ఉపవాసం చేసి నక్షత్ర దర్శనం అయ్యాక విరమిస్తారు. కార్తీకం చలికాలం కావడంచేత మానవులకు ఆహారం అరుగుదల మందంగా ఉంటుంది. కాబట్టి ఈ కాలంలో ఆహారం తినకుండా ఉపవాసం ఉండి రాత్రి భుజించాలంటారు. ఈ నియమాలన్నీ పాటిస్తూ శివునికి బిల్వ పత్రాలతో పూజ చేస్తే భక్తుల కోరికలు నెరవేరుతాయి. కార్తీకంలో దానాలు పుణ్యదాయకం. ఈ నెలలో సాలగ్రామ దానం, దీపదానం, స్వయంపాకదానం, అన్నదానం, వస్త్ర దానం, కంబళ్ళ దానం చేసిన వారికి విశేష ఫలితాలు

లభిస్తాయి. అన్ని దానాలలో అన్నదానం పుణ్య దాయకం. గోసేవ, గోపూజ జరిపి చక్కటి దానా పెడితే శివ పరమాత్మ భక్తులను తన గుండెల్లో పెట్టుకుంటాడు. ఆనందామృత వర్షాన్ని భక్తులపై కురిపిస్తాడు.

కార్తీక వన భోజనాలు

**యత్కించ త్కార్తికేద-త్తంహ రావృద్ధిశ్యమానవై: తదక్షయం లభ్యతే-పై అన్నదానం విశేషత:॥**



శివకేశవులను ఉద్దేశించి కార్తీకంలో చేసే కార్యాలు ఏవైనా తరగనన్ని పుణ్యాలు యిస్తాయి. అన్నదానం అయితే ఇంకా చెప్పనవసరం లేదు. ఆధ్యాత్మిక ఫలితాన్నిస్తుంది సామాజిక ఏకత్వాన్ని ఇరుగుపొరుగుతో, సహోద్యోగులు, సహపాఠీలతో సహపంక్తి భోజనాలు స్నేహ బంధానికి బలాన్నిస్తాయి. వీటిని నిర్వహించడం వల్ల అనంతమైన పుణ్యఫలాలు లభిస్తాయి. అట్టి వనాల్లో మర్రి, రావి, మామిడి, జమ్మి మొదలగు మోదుగ పెద్ద ఉసిరి సర్వదేవతాత్మకమైన విష్ణు తులసి, లక్ష్మి తులసి ఉంటే శ్రేష్టం. కొన్ని మొక్కలు లేకపోతే కుండీల్లో అయినా పెట్టి తేవచ్చు. సూతమహర్షి నైమిశారణ్యంలో కార్తీక పౌర్ణమినాడు అందరితో కలిసి ఉసిరి చెట్టు కింద భుజించాడు. ఔషధగుణాలు నిండిన ఉసిరి చెట్టును సరస్వతి అంశగా చెబుతారు. కార్తీక మాసంలో ఈ ఉసిరిచెట్టును కార్తీక దామోదరునిగా భావించి దేవతలందరూ ఆశ్రయించి ఉంటారు. కార్తీక సాంప్రదాయాలు అన్నింటిలో మానసిక ఉల్లాసాన్ని, ప్రశాంతతను అందించే సాంప్రదాయం ఉన్నది. వివిధ జాతుల చెట్లు ఉన్న తోటలో ముఖ్యంగా ఉసిరి చెట్టు ఉన్నచోట ఆటపాటలతో గడిపి భోజనం చేయటం ఆచారం. ఇలా చేయడం వల్ల అశ్వమేధ యాగం చేసిన ఫలితం లభిస్తుందంటారు. సాలగ్రామ పూజ సాధ్యం కానప్పుడు లక్ష్మీనారాయణ ప్రతిమను గానీ, ఫోటో గానీ ఉంచి పూజించాలి. పసుపు, గంధం, కుంకుమలతో ఉసిరిచెట్టును అలంకరించి 21 నామాలు చదువుతూ పుష్పాలతో పూజించాలి. ఉసిరి చెట్టు కు తొమ్మిది ప్రదక్షణలు చేయాలి. పిండివంటలతో షోడశోపేతమైన విందును సమకూర్చి ఉసిరి చెట్టుకు నివేదన చేయాలి. వనదేవతలకు పక్షులు మున్నగు ప్రాణులకు శ్రద్ధగా పెట్టి అందరూ



సంతోషంగా భుజించాలి. దైవ సంబంధిత కథలు, కార్తీక ప్రాశస్త్యము చెప్పించుకుని కాలక్షేపం చేయాలి. ఇలా చేస్తే అది సరైన వన భోజనం. కార్తీక వనభోజనాలు 'అనుబంధాల మేళాకు వేదికగా నిలుస్తాయి. సమారాధన ఐకమత్యానికి నిదర్శనం. కార్తీక పౌర్ణమి వేడుకలు శంకరుడు త్రిపురాసురుడిని సంహరించిన రోజు. ఈ పౌర్ణమి త్రిపుర పౌర్ణిమిగా వ్యవహరిస్తారు. ఈ రోజున పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం శివుని అభిషేకించి మారేడు దళాలతో పూజించి నైవేద్యాలు సమర్పిస్తారు. వరిపిండితో గానీ గోధుమ పిండితో గానీ చేసిన ప్రమిద లేక వెండి ప్రమిదలో గానీ ఆవు నెయ్యితో దీపాన్ని వెలిగించి శివాలయంలోనైనా, నదీతీరంలోనైనా బ్రాహ్మణునికి దానం ఇవ్వాలి. నదులలో దీపాలు వదలాలి. భార్యాభర్తలు అనుబంధానికి ప్రతీక పార్వతీ పరమేశ్వరులు. క్షీరసాగర మథనం సమయంలో దేవతలంతా వచ్చి "దేవరా ఈగరళాన్ని నువ్వే స్వీకరించాలి" అని విన్నవించుకున్నారు. పరమశివుడు పార్వతి వైపు చూసాడు. సర్వమంగళ సంతోషంగా సరేనంది. జగత్ కళ్యాణం కోసం పరమేశ్వరుడు తీసుకొన్న నిర్ణయం ఇది. కాదని ఎలా అంటుంది. అర్ధనారీశ్వర తత్వం అంటే అదే. ఒకరి అభిప్రాయాన్ని ఒకరు హృదయపూర్వకంగా గౌరవించడం. అమ్మవారి సహృదయానికి కృతజ్ఞత తెలుపుతూ కార్తీక పౌర్ణమి రోజున శివాలయాల్లో జ్వాలాతోరణం ఉత్సవాలను నిర్వహిస్తారు.

శివాలయాల్లో రాత్రి జ్వాలాతోరణం క్రిందనుంచి మూడు సార్లు అమ్మవారిని దాటిస్తారు. ఆ వెనుకే భక్తులు దాటుతారు. ఆ జ్వాలాతోరణాన్ని వెలిగించి దాని మధ్య నుండి దాటినవారు నరక ద్వారాన్ని చేరుకోరంటూ అశుతోషుడు అనుగ్రహిస్తాడు. ఆ అగ్నికి ఆహుతి కాగా మిగిలిన గడ్డిని కొంత ఇంటి చూరులోనూ, పశువుల గడ్డివాములోనూ, ధాన్యాగారంలోనూ, పొలాల్లో-

నూ ఉంచుతారు. ఫలితంగా ధాన్యాగారంలో ధాన్యం అక్షయముగా ఉంటాయి. ప్రశాంతత జీవితానికి అది రక్షగా ఉంటుందని భక్తుల విశ్వాసం. కార్తీక పౌర్ణమి నాడు స్త్రీలు రెండు నోములు నోచుకుంటారు.

(1) కార్తీక చలిమల్ల నోము॥ మూడు సంవత్సరముల పాటు చలిమిడి వాయినాలు ముత్తైదువులకు ఇస్తారు. (2) కృత్తికా దీపాల నోము॥ కార్తీక పున్నమి నాడు కృత్తికా నక్షత్రం కలిసిన సంవత్సరము నుండి మూడుసంవత్సరముల పాటు భక్తితో దీపాలు వెలిగించి పుణ్యం సంపాదిస్తారు.

క్షీరాబ్దిద్వాదశి ప్రతి ఏటా కార్తీకశుద్ధ ద్వాదశిని క్షీరాబ్దిద్వాదశి గా జరుపుకుంటాం. కృతయుగంలో దేవదానవులు క్షీరసాగరాన్ని మదించిన దినమిదేనని చెబుతారు. దీన్ని చిలుకు ద్వాదశి, యోగేశ్వర ద్వాదశి, హరి బోదన ద్వాదశిగా పిలుస్తారు.

భారతీయ సంప్రదాయంలో తులసికి అధిక ప్రాధాన్యత ఉంది. దేవతార్చనకు తులసీదళం అతి శ్రేష్టం. శ్రీమహావిష్ణువు తులసిమొక్కలో నిగూఢంగా ఉంటాడని బ్ర-



హ్మోపనిషత్తు తెలుపుతుంది. తులసి సాక్షాత్తు లక్ష్మీ దేవి అలంకారం. తులసిని దేవతగా భావించి పూజిస్తారు. దీపావళి నాటి లాగా కార్తీక శుద్ధ ద్వాదశి రోజున ఇంటినిండా దీపాలు ప్రమిదలలో వెలిగిస్తారు.

ఈ రోజున ఉసిరికాయతో కూడిన కొమ్మను తులసితో కలిపి పూజించి దీపారాధన చెయ్యడం ఆచారం. చిలుకు ద్వాదశినాడు తులసికోట వద్ద కర్ర పాతి ఆకాశ దీపాన్ని వెలిగించాలని శాస్త్రం చెబుతోంది. ఈ రోజున క్షీరాబ్ధి నుండి శ్రీమహాలక్ష్మి ఉద్భవించి శ్రీహరిని వివాహం చేసుకున్న రోజు. ఈ రోజున ముత్తైదువులను లక్ష్మీ స్వరూపులుగా భావించి పసుపు కుంకుమలతో తాంబూలం ఇచ్చి ఆశీర్వాదం పొందాలి. ఈ రోజున విష్ణాలయాలను దర్శించిన భక్తుల కోరికలను మన్నించి విబూతి (ఐశ్వర్యం) కలిగిస్తారు. విష్ణుమూర్తిని మోహిని రూపంలో అలంకరిస్తారు. ఈ రోజున దేవాలయానికి వెళ్లి 360 ఒత్తులతో అఖండ దీపాన్ని వెలిగించడం పుణ్యప్రదం. పోలిస్వర్గ దీపాలు కార్తీక మాసం పూర్తి అయిన పిమ్మట మార్గశిర పాడ్యమి తెల్లవారుజామున మగువలు అందరూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తాము చేసిన కార్తీక స్నానం, దీపారాధన వ్రత ఉద్యాపన చేసి అరటి దోప్పలో నేతి దీపాలు వెలిగించి నదిలో వదిలిపెడతారు. ఈ రోజున పోలిస్వర్గ దీపంగా భక్తిప్రపత్తులతో నదీ తీరాన నిర్వహించి ఇంటికి చేరుకున్న తర్వాత పోలి స్వర్గం కథ చెప్పుకుని అక్షింతలు తలమీద వేసుకుంటారు. ఈ వ్రతాన్ని ఆచరిస్తే ఇహలోకంలో సుఖం, పరలోకంలో మోక్షప్రాప్తి కలుగుతాయి. ఈ కథ కార్తీకమాసమంతా చేయాల్సిన స్నాన దీప విధులను తెలియజేస్తుంది. కార్తీకంతో మొదలైన మాసం లోనే కాదు, నిరంతరం మానవతా దీపాలు వెలిగించడమే ఈశ్వర అనుగ్రహాన్ని సంపాదించి పెడుతుంది.

**హర హర మహాదేవ శంభో శంకర**

# హితోక్తులు

పాలలోన పులుపు తీలతో గలసిన
విరిగిపోవునట్లు విమలమైన
తెలివినెల్ల యాశ కలిగించి చెరుచురా
విశ్వదాభిరామ వినురవేమ

ఏదైనా పులుపు పాలతో కలిస్తే పాలు విరుగును. అవి పనికిరాకుండా పోవును. అలాగే ఎంత తెలివి ఉన్నా ఏకొద్ది ఆశ, భ్రాంతి నెలకొన్నను అతని ఆనందం చెడి, జ్ఞానమూ నశిస్తుంది.

నవ్వకుమీ సభ లోపల
నవ్వకుమీ తల్లి తండ్రి నాథుల తోడన్
నవ్వకుమీ పరసతులతో
నవ్వకుమీ విప్రవరుల నయమిది

ముఖ్యులు నిర్వహించు సభలయందు, కన్నవారి దగ్గర, ప్రజాపాలకుల దగ్గర, పరస్త్రీలతో, బ్రాహ్మణోత్తములతో హాస్యము లాడకూడదు. అది మంచిది కాదు.


అష్టౌ గుణాః పురుషం దీపయంతి
ప్రజ్ఞా చ కౌల్యం దమః శ్రుతం చ
పరాక్రమశ్చా బహు భాషితా చ
దానం యథా శక్తి కృతజ్ఞతా చ

ఎనిమిది గుణాలు మానవుని ప్రకాశింపజేస్తాయి. ప్రజ్ఞ, సద్వంశంలో జన్మించడం, ఇంద్రియ నిగ్రహం, విద్య, పరాక్రమం, మితంగా మాట్లాడడం, శక్తికి తగినట్టుగా దానం చేయటం, కృతజ్ఞతను కలిగి ఉండటం.

# సంప్రదాయ సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన ఆచార్య కోవెల సుప్రసన్న

తుమ్మూరి రాంమోహనరావు





నాటి ఓరుగల్లు,నేటి వరంగల్లు మేటి కవి పండితులకు కాణాచి.కాకతీయుల కాలం నుండే కవితా స్రవంతి ప్రవహిస్తూ వస్తున్నది. కాకతి రుద్రమదేవులు,పాల్కురికి సోమన, బమ్మెర పోతనాదులతో సాహితీ క్షేత్రంగా వెలుగొందుతూ వస్తున్నది.

ఆ పరంపరలో అక్కడి సాహతీ క్షేత్రాన్ని కొన్ని దశాబ్దాలనుండి సంపద్వంతంగా ప్రసన్నం

గా ఉంచుతూ వస్తున్న ఇరువురు విద్వత్కవులు ఒకరు ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య బాబాయి కోవెల సంపత్కుమారాచార్య ఇప్పుడు లేరు, కాని ఒకప్పుడు వీరిద్దరూ జంటకవులు. ఇరువురిదీ విశ్వనాథ మార్గము. ప్రస్తుతము అశీతి దాటిన ఆచార్య సుప్రసన్న కుమారుని తో హైదరాబాదులో ఉంటున్నారు.


అప్పట్లో దిగంబరకవులు సాహిత్యాన్ని మరో మార్గం

పట్టిస్తే ,దానికి ప్రతిగా చేతనావర్తం అనే పేరుతో సంపత్కుమార, సుప్రసన్న, పేర్వారం,వేణుముద్దలనరసింహారెడ్డి గారలు కలిసి సంప్రదాయవాదాన్ని బలపరుస్తూ కవిత్వ రచనలు చేసారు. చేతనావర్తం సాహిత్య చరిత్రలో ఒక మైలు రాయి.

ఇప్పటికీ దాని కొనసాగింపుగా 'స్వాధ్యాయ' పేరుతో నారపల్లి లోని వారి గృహం లోని గ్రంథాలయంలో సుప్రసన్నగారి కనుసన్నలలో సాహిత్య కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

మనకు కవులు చాలామంది వున్నా విద్వత్కవులు తక్కువే. ఆ అతి తక్కువ మంది విద్వత్కవులలో ఆచార్య సుప్రసన్న ఒకరు. పరిష్కరణలు,విమర్శలు,వ్యాఖ్యానాలు,పరిశోధనలతో పాటు స్వీయ కవిత్వం విరివిగా వెలువరించిన సుప్రసన్న గారి కవిత్వం ఆధునిక ఆధ్యాత్మిక పరిమళాలతో గుబాళిస్తుంది.వరంగల్లు కళాశాలలో ఉద్యోగం చేస్తూనే అనేక సాహిత్య కార్య క్రమాలు నిర్వహించిన సాహిత్యైక జీవి. సుప్రసన్న గారు చేసిన అపారమైన సాహిత్య కృషిని అద్దంలా చూపిస్తుంది వారి అశీతి సందర్భంగా వెలువరించిన సంచిక 'సన్నుతి'.ఈ సంచికలో వారు రాసిన పలు కావ్యాలపై ప్రసిద్ధుల సమీక్షలున్నాయి.

శబరి ఇతివృత్తంతో 1954-55 లలో కోవెల సంపత్కుమారాచార్య,కోవెల సుప్రసన్నాచార్య ఇరువురు కలిసి హృద్గీత శతకరూప పద్య కావ్యం రాసి కవిసమ్రాట్టు విశ్వనాథ సత్యనారాయణ గారికి అంకిత మిచ్చారు. విశ్వనాథను సంబోధిస్తూ రాసిన పద్యం చూడండి.




**నీవు కవిత్వ వహ్నిని జనించిన వాడవు**
**నిన్ను నవ్యతా**
**శ్రీవనజాత బంధువుగ చింతన సేతుము.**
**నీ కళాత్మ యాం**
**ధ్రావళి మానసాంతరములందిన లాసిక యయ్యె. సర్వ వి**
**ద్యావలి రూపమెత్తి భవదక్షియుగమ్మున నాట్యమాడెలే**

వింశతి ప్రాయంలోనే ఇంత చక్కగా పద్యవిద్యను పట్టు జిక్కించుకున్న కవి వరేణ్యులు వీరు. ఈ కాకా కొడుకుల సాహిత్య సహవాసము అపూర్వమైనది.

ముందు మాటలో విశ్వనాథ 'ఇందలి సంబోధనలు,సమాసములు పాండిత్య స్ఫోరకములై యొక విలక్షణమైన కూర్పుచున్నవి.పలుకుబడి గడుసుదేరి పద్యము నుయ్యాలలూపుచున్నవి. మచ్చుకు ....


**శకలిత నీలరత్న పరిసర్పదుదార మరీచి మాలికా**
**ప్రకటన శీలముల్ ప్రభుని పాదరుచుల్**
**శబరీ విలోచనాం**
**తిక నికసన్మహః పథ జనీనములై విలసిల్లె**
**పాంపనీ**
**ధికలననంత తాపహర ధీకములున్ పరినష్ట శోకముల్.**



ఆ తరువాత సుప్రసన్న గారు విడిగా ఆనందలహరి, తేజశ్చక్రము, అధునా, ఋతంభర, పాండిచ్చేరి గీతాలు పన్నెండు,

శ్రీ పాంచాల రాయ శతకము,-శతాంకుర, స్తుతి ప్రబంధము, కన్నీటి కొలను, కృష్ణ రశ్మి, శ్రీనిరుక్తి, శ్రీ నృసింహ ప్రపత్తి, సాంపరాయం, శేఫాలిక, ప్రీతి పుష్కరిణి, మణి సేతువు వంటి కవితా సంపుటాలు వెలువరించారు. ఇందులో కొన్ని పద్య ప్రక్రియ లో మరికొన్ని వచన కవిత్వ ప్రక్రియలో ఉన్నాయి. శేఫాలిక రవీంద్రుని గీతాంజలిని గుర్తుకు తెస్తుందని ప్రముఖ రచయిత నవీన్ గారన్నమాట నిజం.

అశీతి సంచిక కోసం నేను వీరికావ్యాల విశిష్టతను పొందుపరచి రాసిన గేయం 'ఓరుగల్లు కోవెల' చూడండి.



పుణ్యభూమి ఓరుగల్లు
పూత కవుల పుట్టినిల్లు
కవి పండితులకు కోవెల
కాకతీయ కళాశాల

అట వికసించిన కుసుమం
ఆధ్యాత్మిక భావ ధ్వజం
శ్రీమాతాచరణాంబుజ
సేవిత నిత్యోత్సవం

సుప్రసన్న నరసింహుని
దీవెన మన సుప్రసన్న
చైతన్యపు దీప్తుల కొక
కోవెల మన సుప్రసన్న

విశ్వనాథ హృదయావి
ష్కరణం ఈయనకిష్టం
స్ఫు టమగు రసరాజధాని
కృతియే దానికి సాక్ష్యం

దీపవృక్ష కాంతులలో
దివ్యత్వము పొదిగె నితడు
శేఫాలిక కావ్యమ్మున
శేముషి ప్రసరించె నితడు

శ్రీమాతా దివ్య పదాం
బుజ నిర్మల భక్తి నిరతి
మణి సేతువు కృతిగ మల్చి
అర్చించిన ఆర్యుడితడు


యోగీశ్వరుడౌ కృష్ణుని
ఉజ్వల నీలమణి ప్రభ
లందు తనిసి కృష్ణరశ్మి
కావ్య రచన తపన బూనె

జీవుని రాకల పోకల
యునికను వస్తువు గైకొని
యోగనృసింహార్చనగా
పద్యమాలల్లి వేసె

శ్రీలక్ష్మి అష్టోత్తర
శతనామ విశిష్ట భాష్య
మనునట్టుల శ్రీనిరుక్తి
కావ్యము వెలయించినాడు

పరిశోధక విద్యార్థుల
పట్టుగొమ్మ సుప్రసన్న
కాకతీయ కవివరులకు
కోవెల ఒక పెద్దయన్న

వీరి విమర్శా గ్రంథాలు సాహిత్య వివేచన, సహృ




వీరి విమర్శా గ్రంథాలు సాహిత్య వివేచన, సహృదయచక్రము,విశ్వనాథ మార్గము,భావుకసీమ,పోతన చరిత్రము, అధ్యయనం,చందన శాఖి, రసరాజధాని వంటివి వారి పాండిత్య గరిమకు,పరిశోధనా పటిమకు చక్కని ఉదాహరణలు.

తెలుగులో కవీనాం కవిః అనదగ్గవాడు వసుచరిత్ర కారుడైన భట్టుమూర్తి అని పిలువబడే రామరాజ భూషణుడు. ఇతని కావ్యం లో సంగీతం అంతర్లీనంగా ప్రవహిస్తూ, శ్లేష చెంగలిస్తుంది. సరియైన వ్యాఖ్యానం చదవనిదే అర్థం కాని ప్రౌఢ కవిత్వం.

ఆయన వసుచరిత్ర అనుశీలనం పరిశోధనాంశం చేసుకుని ఉస్మానియా యూనివర్సిటీ నుండి పట్టా పొందారు. అప్పటికి కాకతీయ యూనివర్సిటీ ఏర్పడలేదు. వీరి బి.ఎ., ఎం.ఎ. అన్నీ ఉస్మానియాలోనే. ఎం ఏ అయిన తరువాత హైదరాబాదు కళాశాలల్లో,యూనివర్సిటీ లో అధ్యాపకత్వం కొనసాగిస్తూనే ఇటలీ దేశానికి చెందిన డెల్లియార్టీ యూనివర్సిటీనుండి డిప్లమా డి మెరిటో సర్టిఫికెటు పొందారు.

1976 లో కాకతీయ యూనివర్సిటీ లో ప్రొఫెసరుగా చేరి పలు విధాలుగా సేవలందించారు.వీరి నేతృత్వం లో ఎందరో పిహెచ్.డీలు పొందారు.

వరంగల్లు లో అనేక సాహితీ సంస్థలతో అనుబంధం కలిగి వుండి స్థానిక సాహిత్య జ్యోతిని ప్రజ్వలింప జేసిన ప్రతిభాశాలి. పోతన



విజ్ఞాన కేంద్రము కార్యదర్శి అనేక సాహిత్య కార్యక్రమాలు చేపట్టినకార్య నిర్వహణలో దిట్ట కోవెల సుప్రసన్న. అలాగే కొంతకాలం వరంగల్లులోని విశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాల కరెస్పాండెంట్ మరియు కార్యదర్శిగా సేవలందించారు. ఆ సమయంలో వీరి ఆధ్వర్యంలో ఆ కళాశాలలో వరుసగా మూడు సంవత్సరాలు జిల్లాలవారీగా తెలంగాణ సాహిత్య చరిత్రకై సంగోష్ఠుల ఏర్పాటు చేయడం జరిగింది.ఆ తరువాత అవి పుస్తక రూపంలో కూడా వెలువడ్డాయి. జిల్లాల ప్రాచీన,అర్వాచీన, ఆధునిక సాహిత్యాల చరిత్ర సేకరణ తెలంగాణా ఏర్పడక మునుపే వీరి సంకల్పంతో జరిగింది. నా అదృష్ట వశాత్తు విశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాల ఏర్పాటు చేసిన సంగోష్ఠిలో ఆదిలాబాదు జిల్లా ప్రతినిధిగా పాల్గొన్నప్పు డు వీరితో పరిచయభాగ్యం కలిగింది. అప్పటి నుండి వారు పంచుతూ వస్తున్న వాత్సల్యం అమూల్యమైనది.


పలు సాహిత్య సభలలో సెమినారులలో వీరు ప్రసంగాలు చేయడం జరిగింది.ఏది చెప్పినా మూలాలలోకి వెళ్లి సాక్ష్యాలు ఋజువులతో సహా చెప్పగల ప్రావీణ్యం ఈ ఆచార్యునిది.

ప్రతిభ పరిమళం వంటిది కనుక అది దాగదు. ఈయన ప్రతిభా

పరిమళం వీరికి అనేక పురస్కా-రాలు అందుకునేట్టు చేసింది. వీరుఅందుకున్న పురస్కారం వీరివల్ల మరింత తేజోమయం కావడం వారి పాండితీ ప్రకర్ష, సాహితీ విరాడ్రూపం, ఆధ్యాత్మిక భావసంపన్నతా, సంప్రదాయప-రిరక్షణా సంసిద్ధత మొదలైనవి కారణాలుగా నిలుస్తాయి.

1955లో తెలంగాణ రచయితల సంఘం నుండి కవిత్వానికి పు-రస్కారం పొందడంతో మొదలు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం తరపున ఉత్తమ సాహితీ వేత్తగా గౌరవ నీయులు ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌గారి చేతులమీ-దుగా గైకొన్న పురస్కారం వరకు ఎన్నో పురస్కారాలు గ్రహించారు. తెలుగువిశ్వవిద్యాలయం నుండి ఉత్తమ విమర్శకునిగా ఒకసారి, ఉత్తమ పరిశోధకుడిగా మరొ-కసారి పురస్కారాలు పొందారు. అలాగే అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకునిగా పురస్కా-రం పొందారు. ఇలాంటివి ఇంకా ఎన్నో వున్నాయి.

విశ్వనాథ మార్గాన్ని విడిచిపెట్ట-కుండా ఆయన ఆయన ఆశయ-సిద్ధి కొనసాగింపుకై దీక్షవహించిన వారు ఆచార్య కోవెల సుప్రసన్న. ఈ సాహితీ సుసంపన్నుణ్ని కన్న-వారు పుణ్య దంపతులుశ్రీమాన్ కోవెల వేంకట నరసింహాచార్యు-లు మరియు లక్ష్మీనరసమ్మగా-రలు.కోవెల వారి జన్మదినం 17 మార్చి 1936.జన్మస్థలం వరంగ-ల్లు.



సుప్రసన్నగారి కుమారుడు కోవెల సంతోష్కుమార్ పత్రికా రంగంలో పని చేస్తూ పితృదేవుల అడుగుజాడలలో ఆయన ఆశ-యాలను నెరవేరుస్తూ ఉన్నారు. హైదరాబాదులోని నారపెల్లి లో వీరి గృహం స్వాధ్యాయ పేరుగల పెద్ద గ్రంథాలయం. తరచుగా సాహిత్య సమావేశాలు జరిగే శారదా నిలయం. సాహిత్య విష-యాలకు పరిమితమైన సంచిక ఆన్ లైన్ పత్రికమరియు వీడియో దృశ్య మాలిక వీరి ఆధ్వర్యంలో ని-ర్వహించ బడు తున్నది. సాహిత్య వారసత్వం కొనసాగుతు న్నది.

నా అదృష్ట వశాత్తు విశ్వేశ్వర సంస్కృ తాంధ్ర కళాశాల ఏర్పాటు చేసిన సంగోష్ఠిలో ఆదిలబా-దు జిల్లా ప్రతినిధిగా పాల్గొన్న-ప్పు డు వీరితో పరిచయభాగ్యం కలిగింది.అప్పటి నుండి వారు పంచుతూ వస్తున్న వాత్సల్యంఅ-మూల్యమైనది. నిరాడంబరుడు, ప్రేమ తత్పరుడు,కవి, ఆధ్యాత్మిక సంపన్నుడు,సాహితీ పరిపూర్ణు డు,విమర్శకాగ్రేసరుడు నిర్వహ-ణాకుశలుడు

శ్రీమాన్ ఆచార్య కోవెల సుప్రస-న్న గారు ఇరు తెలుగు రాష్ట్రాలు గర్వించదగిన వారు. వారందిస్తు-న్న సాహితీ సేవలకు నమస్సులు.

# కర్పూరవసంతరాయులు

( నృత్య నాటిక)



కర్పూర వసంత రాయులు బిరుదాంకితుడైన కొమరగిరి రెడ్డి నవరాత్రులు జరిపించే వసంతోత్సవ వేడుకల వైభవాలు వర్ణనాతీతం. రసికప్రభు ఉద్యానవన-ములో......

వసంతోత్సవం
వచ్చింది వచ్చింది వనమహోత్సవం
వసంతరాయుని వనములో వసంతోత్సవం

ఇంద్రధనస్సు ఇలకి దిగివచ్చినట్లు
రమణీయ రంగుల రసోత్సవం
చెరకువింటి రేడు చెలరేగినట్లు
రసిక భూపాలుని శృంగారోత్సవం
వచ్చింది వచ్చింది వనమహోత్సవం
వసంతరాయుని వనములో వసంతోత్సవం

పువ్వుల పరిమళాల పుప్పొడియే  బుక్కాగా
గుబాళించు గులాబీల గంధాలే
గులాల్ కాగ
సుసౌగంధ  సులేపిత చందనోత్సవం
సుమధుర సుస్వర సంగీతోత్సవం
వచ్చింది వచ్చింది వనమహోత్సవం
వసంతరాయుని వనములో వసంతోత్సవం

ఆ ఆనందోత్సవంలో అపురూప అందాల రాశి లకుమ దేవి శృంగారభ-రిత నాట్యకేళీ విలాసం, నవమోహనం, నవరసభరితం. లకుమ అందెలు ఘల్లన , వసంతరాయుని ఎద జల్లన...

అంజలి

కర్పూర రాయునికి కనకాంగి కైమోడ్పులు
కాంతాదాసునికి కలకంటి కౌగిళ్ళు

భూపాళ రాగాల మేలుకొలుపుతో
మోహన రాగాల మోహపాశముతో
వసంత రాగాల వలపువందనముతో
కళ్యాణి రాగాల కరబంధనముతో
కర్పూర రాయునికి కనకాంగి కైమోడ్పులు
కాంతాదాసునికి కలకంటి కౌగిళ్ళు

సరసాంగునికి సరస సల్లాపాలతో
సంగీతప్రియునికి సప్త స్వరాభిషేకాలతో
కవిరాజునకు కలికి కవితా కుసుమాలతో
కదనవీరునికి కరవాల కరజ్యోతులతో
కర్పూర రాయునికి కనకాంగి కైమోడ్పులు
కాంతాదాసునికి కలకంటి కౌగిళ్ళు.

లకుమాదేవి నాట్యకళా నైపుణ్యానికి, సాటిలేని సరసిజనేత్రి సౌందర్యానికి వసంతరాయులు వశమైపోయెను, దాసోహమనెను...

లకుమ లావణ్యం

లలిత లతాంగి లకుమ లావణ్యం
లతాంగుల లాస్య లలాస విలాసం

అంగన అంగముల కూర్పు కాంచి
అప్సరలే అచ్చెర ఒందెను
జాహ్నవి జఘన జలతారు చూసి
జాణలే నివ్వెర చెందెను
జవ్వని జాబిల్లి మోము వీక్షించి
జలజాక్షుల కనులు కెంపులాయెను

అతివ అందాల చేర్పు చూచి
అష్టనాయికలే ఆశూయ చెందెను .

మనోహరిని  మధురాధుర సుధలు ఒలక
మాతంగినులే మత్తెక్కి సొలసేను
మధురవాణి మృదు పదములు పలుక
మత్తకోకిలలే మౌనముగ నిలిచేను
చెలియ చెక్కుటద్దాల చేమంతులు పూయగ
విరిబోణులే  వివసులై  వేచేను
చకోరాక్షి  చిరుఅందెలు నాట్యము ఆడగ
చిత్రాంగినులే చిత్తరువులుగ మారేను
ఓ లలన
సొగసులొలికించు సౌందర్య లహరి
అవనియందు అతిలోక సుందరి
దాసుడాయెను నీకు ఈ ధరణీపతి.

లకుమ ప్రేమ కడలిలో ఓలలాడుచో రాజ్యాన్ని, రాణిని విస్మరించిన వసంతరాయులిని బంధవిముక్తుని చేయమని, రాజ్యపరిరక్షణకై  రాణి లకుమను అర్దిస్తో....

రాణీ విన్నపం

మోహనాంగులే మోహితులగు మోహన రూపవతి
మోహపాశమున బందితుడాయె నీకు నా పతి

రాజ ప్రసాదము చీకటాయెను
రాణీ వాసము శోకమాయెను
రాజ్య ప్రజలు తల్లడిల్లెను
రాజు లేక పరాధీనులాయెను
రసభూషిణీ రవ్వంత కరుణచూపి
రాజ్యమును కాపాడు రాజుని పంపి

మహరాణి విన్నపమును గ్రహియించిన లకుమ, మహారాజుని తన

పురమున బంధించుట పాడికాదని తెలుసుకొని చేరవచ్చిన విభుడితో...

లకుమ వీడ్కోలు
మహారాజ  మన్నించి మరచిపోవయ్యా
మగువపై మరులువీడి మరలిపోవయ్యా

అంతఃపురము నీ నివాసము
అఖిల ప్రజలకి నీవే పరిరక్షణము
ఆటపాటలు నీకిక అసాధ్యము
అనురాగలకు నీవు అతీతము
మహారాజ  మన్నించి మరచిపోవయ్యా
మగువపై మరులువీడి మరలిపోవయ్యా

మహారాణి మదినేలు మగరాయుడవై
మణిభరిత సింహాసన సార్వభౌముడవై
మహానగర పురప్రజల పరిపాలకుడవై
వర్ధిల్లు వెయ్యేళ్ళు వసంతభూపాలుడవై
సెలవియ్యి నాకింక దయాసాగరుడవై

బాహ్య సౌందర్యమే కాదు అంతర్ సౌందర్యం కూడ కలిగిన లకుమాదేవి , చెలికాడు మనసు మారి మరలివచ్చునేమో అన్న సంశయముతో రాజ్యముకొరకు ప్రాణత్యాగము చేసెను.

కర్పూర వసంతరాయులు లకుమ ప్రణయగాథ రసరమ్య కావ్యం.

కందాళం రజనీరాణి
బ్రిస్బేన్ - ఆస్ట్రేలియా

# దక్షిణ కాశి ఆలంపురం ఆలయాలు



మత్స్యరాజ హరగోపాల్




(గత సంచిక తరువాయి)

మన తెలంగాణ రాష్ట్రం లోని ఆలంపురం జోగులాంబ జిల్లాలో చాళుక్య రాజుల కళా విధానంలో నిర్మితమైన ఆలయాలు ఆలంపురాలో తప్ప మరెక్కడ కానరావు. ఇక్కడి ఆలయాల నిర్మాణం విభిన్న రీతుల్లో సాగింది. దేవాలయాల శిఖరాలు ఉత్తర భారతీయ కళా ప్రభావాన్ని సూచిస్తుంటే, దేవాలయాల లోపలి భాగం పశ్చిమ భారతదేశంలోని శిలా నిర్మిత దేవాలయ విధానం లో ఉన్నాయి.దక్షిణభారతదేవాలయ శిఖరాలకు, ఆలంపుర ఆలయాల శిఖరాలకు నిర్మాణంలో కొంత సామ్యం లేకపోలేదు. గుప్తరాజుల కళా విధానానికి ఆలంపుర దేవాలయములు నిర్మించిన బాదామీ చాళుక్య రాజుల ఆలయ నిర్మాణానికి సామ్యం కనబడుతుంది.

ఆలంపురం స్థలపురాణం,స్కాంధపురాణంలో విస్తృతంగా వర్ణింపబడిరది. పాల్కురికి సోమనాథుడు తన పండిరాధ్య చరిత్రలో ఆలంపుర వైభవా న్ని కొనియాడారు. 'రస రత్నాకరము' 'ఆనంద కాండము'లలో అలంపురం పేర్కొనబడిరది.

## ఆలంపుర ఆలయాల శిల్ప కళా వైభవం

ఈ మందిరాలన్నీ ఒకే సమయంలో నిర్మితమైనట్టిది కావున బాలబ్రహ్మ మందిరం చాళుక్యుల శిల్ప కళాత్మకంగా నిర్మితమైన పల్లవరాజుల ప్రభావం లేకపోలేదు. గర్భగుడి భాగంలో పల్లవరాజు సూచించే గజ లక్ష్మ విగ్రహాలు చెక్కబడినాయి. దేవాలయ స్థంభాలపై క్రీ.శ. ఏడవ శతాబ్ది నాటి తెలుగు లిపిలో వ్రాయబడిన వ్రాతలున్నాయి. చాళుక్య రాజుల కళకు స్వర్ణ బ్రహ్మామందిరం ప్రత్యక్ష ఉదాహరణ. దేవాలయ బహిః ప్రాకారాల పై భాగంలో

గంధర్వ జంటలు విహరిస్తున్న అప్సరసలు మధ్యయుగము నాటి శిల్పకళకు మచ్చుతునకలు. దేవాలయ కుడ్యాలపై నిలువెత్తున దేవీ దేవతల విగ్రహాలున్నాయి. నాట్యం చేస్తున్న నటరాజ శివుడు, అష్టదిక్పాలకులు, లింగోద్భవం, త్రిపురాసుర మర్దనం, కృష్ణలీలలు మొదలైన దృశ్యాలు రమ్యంగా చెక్కబడినాయి.

పద్మ బ్రహ్మ మందిరంలో శివలింగం

వికసించిన కమలంలో ఉంది. ఈ ఆలయం గర్భగుడి మిగతా ఆలయాల కంటే విశాలమైంది. ద్వారబంధాలపై గంగా యమునల విగ్రహాలు మలచబడినవి. గర్భగుడి ద్వారం పైభాగంలో సనక సనందాదులకు జ్ఞానోపదేశం గావిస్తున్న దక్షిణమూర్తి విగ్రహం చెక్కబడిరది. గరుడ బ్రహ్మ మందిర బహి ప్రాకారాలపై ఎన్నో కళాఖండాలు చెక్కబడినాయి. వాటిలో యక్షులు, గంధర్వుల శృంగార క్రిడాచిత్రాలు పేర్కొనదగినట్టివి. మదిర గర్భగుడి ద్వార పైభాగంలో విష్ణువును మోస్తున్న గరుత్మంతుని విగ్రహం మలచబడిరది. మరియొక కళాత్మకమైన మందిరం విశ్వకర్మ మందిరం. ఈ మందిర బహి ప్రాకారాలపై కూడా అత్యంత రమణీయకంగా ఎన్నో చిత్రాలు చెక్కబడ్డాయి. దశావతారాల చిత్రాలు నటరాజ శివుడు గంగోద్భవం త్రివిక్రమ విగ్రహం మొదలైనవి



పేర్కొనబడినట్టివి. ఆలయ బహి ప్రాకారంపై గంగాదేవి విగ్రహం క్రింద వరూధిని ప్రవరాఖ్యుల ప్రణయాన్ని తెలిపే చిత్రాలున్నాయి. ఆలంపురం దక్షిణ కాశీగా పేర్కొనబడుతుంది. ఇక్కడ తుంగభద్రా నదీ, నర్మద ప్రవహించడంవల్లను కాశీ వలెనే అనేక స్నానఘట్టాలు ఉండటంవల్లను అనేక దేవీదేవతలు ఇక్కడ ఉండడం చేతను దగ్గర్లో కృష్ణా తుంగభద్రానది సంగమ స్థలం ఉన్నందువల్ల ఈ సామ్యం సరిపోయేనది. సంగమ స్థలంలో సంగమేశ్వర ఆలయం ఉన్నది. దగ్గర్లోనే పాపనాశనం వద్ద పురాతన ఆలయాలెన్నో ఉన్నాయి.

ఆలంపురంకు కర్నూలు నుండి బస్సులు ఉన్నాయి. హైదరాబాద్` కర్నూలు బస్సు మార్గంలో ఆలంపురం ఉంది.



# శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున క్షేత్రం



మత్స్యరాజ విజయలక్ష్మి

నల్లమల కొండలలో వెలసిన పౌరాణిక ప్రసిద్ధమైన శ్రీశైల క్షేత్రం కర్నూలు మండలంలోనిది. శ్రీశైల పర్వతాలపై విశ్వవిఖ్యాతమైన భ్రమరాంబాదేవి`

మల్లికార్జునస్వామి మందిరాలున్నాయి. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిది. మన దేశంలోని 51 శక్తి పీఠాల్లో ఒక పీఠం ఈ క్షేత్రంలో ఉన్నది. ఆదిశంకరులీ క్షేత్రంలో కొంతకాలం నివాసం చేసి మల్లికార్జున స్వామి వారిని స్తోత్రం చేశారు (శివానందలహరి). అలాగే భ్రమరాంబదేవి అష్టకాన్ని కూడా రచించాడాయన. ‘‘శ్రీశైల నలవాసినీమ్

భగవతీమ్ శ్రీమాతరం భావయే’’ అంటూ స్తుతించాడు. హిందూపద పదషాహి ఛత్రపతి శివాజీ మహారాజు కూడా ఈ క్షేత్రాన్ని దర్శించినట్లు ఆధారాలున్నాయి.

‘శ్రీశైల శిఖరమ్ దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే’’ అంటూ పండితులు తెలిపారు. దగ్గరలోని మందిరంలో నంది కొమ్ముల మధ్య నుండి మరియు టెలిస్కోప్ ద్వారా భ్రమరాంబ మల్లికార్జున ఆలయ శిఖరాన్ని చూడడానికి ఏర్పాటు చేయ బడిరది. అక్కడి నుండి ఆలయ శిఖర దర్శనం చేసుకోవచ్చు.



# శ్రీశైల క్షేత్ర స్థల మహాత్మ్యం



గుప్తరాజైన చంద్రగుప్తుని కూతురు చంద్రావతీ దేవి ఈ క్షేత్రంలో మల్లికార్జున స్వామిని మల్లెపూవులలో పూజిస్తూ, కొంతకాలం తర్వాత స్వామిని వివాహం చేసుకున్నదట. ఈ వృత్తాంతం ఆలయంలోని శిలాఫలకాలపై వ్రాయబడిరది. కథా వృత్తాంతాన్ని తెలిపే చిత్రాలు మంటప బహిః ప్రాకారాలపై మలచబడి ఉన్నాయి. ఇంకో కథ ప్రకారం ఒకానొకనాడు శివుడు శ్రీశైలం అడవుల్లో వేటకు వచ్చి అక్కడ నివసిస్తున్న చెంచు స్త్రీని మోహించి, పెళ్ళియాడి అక్కడే నివాసమేర్పరచుకొన్నాడట. అందుకే ఆయనను 'చెంచు మల్లయ్య' అంటుంటారు. ఈ వృత్తాంతం కూడా ప్రాకారాలపై వరుస చిత్రాలలో మలచబడిరది. ఈనాటికి కూడా శ్రీశైలం మందిరాల గర్భగుడి వరకు మనం వెళ్ళి స్వామిని పూజించవచ్చు, కుల, మత విచక్షణ లేదు. చారిత్రికంగా కూడా శ్రీశైలం ప్రముఖ పాత్ర వహిస్తుంది. ప్రముఖ చరిత్రకారులు పాహియాన్, యువన్‌సంగ్‌లు కూడా తన వ్రాతలలో కృష్ణానదీ తీరంలో నున్న శ్రీ పర్వతాలను పేర్కొన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఇది స్వయంభూ లింగం.

ఆలయంలో చారిత్రిక శాసనాలెన్నో లభ్యమవుతున్నాయి.

క్రీ.శ. 1405లో రెండవ హరిహర రాయలు మందిర ప్రాంగణంలోని ముఖమంటపాన్ని నిర్మించాడట. ప్రసిద్ధుడైన శ్రీకృష్ణదేవరాయలు కూడా ఈ క్షేత్రాన్ని సందర్శించి కొన్ని గ్రామాలను ఆలయానికి దానం చేశాడని తెలుస్తుంది. పాతాళ గంగా వరకు నిర్మించబడిన మెట్లు క్రీ.శ.15, 16 శతాబ్దాములలో కొండవీటి రెడ్డిరాజుల కాలము నాటివి. ఈనాడు కృష్ణానది చేరడానికి రూప్ వే నిర్మితమైంది. ఇది పాతాళగంగ. కృష్ణానదిలో



అక్కమహాదేవి గుహలు ఉన్నాయి. చాలా అందమైన ప్రదేశం ఇది. శ్రీశైల క్షేత్రంలో భ్రమరాంబ ` మల్లికార్జున ఆలయ దర్శనానికంటే ముందు సాక్షి గణపతిదర్శనం చేసుకోవడం కూడా ముఖ్యమైంది. ఇంతేకాక ఇక్కడ చెంచువారిచే పూజింపబడుతున్న ఇష్టకామేశ్వరి దేవి దర్శనం కూడా చేసుకోవచ్చు. అయితే ఈ మందిరం చేరడానికి మార్గం సుగమమైంది. కానీ తప్పక దర్శించవలసిన ప్రదేశం ఇది. ప్రకృతి రామణీయతకు నల్లమల అడవులన్నీ మార్గమంతా మనల్ని మంత్రముగ్ధుల్ని గావిస్తోంది. క్రీ.శ. మొదటి శతాబ్దిలో బౌద్ధాచార్యులైన నాగార్జునుడిక్కడ నివసించాడని తెలుస్తుంది.

శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున మందిరం కళాత్మకమైనట్టిది. మందిరంలో అద్భుతమైన నటరాజ విగ్రహం ఉత్కృష్ట కళా విధానంలో మలచబడినట్టిది. కథామంటప కుడ్యాలపై శివలీలలెన్నో మలచబడ్డాయి. ‘భిక్షాటన’ చేస్తున్న శివుడు, గజములతో సహా ఒక చేతిలో డమరుకము మరియొక చేతిలో త్రిశూలాన్ని ధరించి వున్నాడు. శివుని ముందు, ఒక బాలుడు భిక్షాపాత్రను పట్టుకొని నడుస్తున్నాడు. భిక్షాటన గావిస్తూ దారుకువనం చేరుకొన్న శివుడు సౌందర్యాన్ని చూచి ముగ్ధులైన ఋషివర్యులు కూడా రమ్యంగా చిత్రీకరించబడినాదిక్కడ. ఇంకో వరుసలో శివ పార్వతుల వివాహ ఘట్టాలు మలచబడి ఉన్నాయి. మరో వరుసలో విశ్వ కర్మను చిత్రీకరించారు. చేతిలో త్రాసును పట్టుకొని ఒకవైపు శివుణ్ణి, మరోవైపు మిగతా దేవలందర్నీ తూలుతున్నాడాయన. తర్వాత శివుని గొప్పతనాన్ని శిల్పి తెలియజేస్తున్నారు. మరో చోట కిరాతార్జునీయ



ఘట్టానికి సంబంధించిన వరుస చిత్రాలున్నాయి. కాళికాదేవితో నృత్యం చేస్తున్న శివుడు, గజమూర్తి, మహిషాస ఎర మర్ధని, మార్కండేయున్ని రక్షిస్తున్న శివుడు, శైవ పురాణాల నుండి గ్రహింపబడిన శివలీలలెన్నో శిల్పాలతో అత్యంత రమణీయకంగా మలచబడి మనల్ని ముగ్ధుల్ని గావిస్తాయి. వీటిని చూచి ఆనందించాలంటే కళానురక్తి, విమర్శనా దృక్పథం, ఓపిక అవసరం. అయితే శ్రీశైల మందిరాన్ని చరిత్రకారులు, కళాకారులు, యాత్రికులు, భక్తులు, పురాతత్వశాస్త్రవేత్తలందరూ తమ తమ దృక్పథాల్లో చూచి ఆనందించ వచ్చు. ఇది ఇక్కడి విశేషం.

మన తెలుగు రాష్ట్రాలలో తిరుపతికి, శ్రీశైల క్షేత్రానికి మిక్కిలి ప్రాముఖ్యత ఉంది. శివకేశవుల భేదము తద్వారా సమసిపోతుంది. శ్రీశైలం తర్వాత క్రింది భాగంలో కృష్ణానది 'పాతాళగంగ' పేరిట ప్రవహిస్తుంది. అత్యంత రామణీయకమైన ప్రదేశమిది. యాత్రికులు 'పాతాళ గంగ'లో స్నానంచేసి దేవిదర్శనం చేస్తారు. శ్రీశైలంలో మరియొక విశేషంహైడ్రోఎలక్ట్రికల్ప్రాజెక్ట్... రాష్ట్రంలో ప్రముఖమైన ప్రాజెక్ట్ ఇది. శ్రీశైల క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాల్లో వైభవోపేతంగా ఉత్సవాలు జరుగుతాయి. వసతి గృహాలు, భోజనశాలలెన్నో ఉన్నాయిక్కడ. తిరుగు ప్రయాణంలో అచ్చంపేట సమీపాన ఉమామహేశ్వర క్షేత్రంలో మందిరాలు కూడా దర్శింపదగినట్టివి. దట్టమైన అడవుల మధ్య ప్రకృతి సంపదకు ఆలవాలమైన ఈ ప్రదేశంలో కొండపైన వెలసిన ఉమామహేశ్వర దర్శనం అతిముఖ్యమైనటువంటిది.

హైదరాబాదు, కర్నూలు, తిరుపతి, గుంటూరు మొదలైన పట్టణాల నుండి సరాసరి బస్సు మార్గమున్నది. రోడ్డు మార్గంగా వెళ్తున్నప్పుడు పర్వతాలపైప్రకృతిసంపదను, వృక్షసంతతిని, తనివితీరా దర్శించి ఆనందించవచ్చు.

` మత్స్యరాజ విజయలక్ష్మి

చేస్తారు. శ్రీశైలంలో మరియొక విశేషంహైడ్రోఎలక్ట్రికల్ప్రాజెక్ట్... రాష్ట్రంలో ప్రముఖమైన ప్రాజెక్ట్ ఇది. శ్రీశైల క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాల్లో వైభవోపేతంగా ఉత్సవాలు జరుగుతాయి. వసతి గృహాలు, భోజనశాలలెన్నో ఉన్నాయిక్కడ. తిరుగు ప్రయాణంలో అచ్చంపేట సమీపాన ఉమామహేశ్వర క్షేత్రంలో మందిరాలు కూడా దర్శింపదగినట్టివి. దట్టమైన అడవుల మధ్య ప్రకృతి సంపదకు ఆలవాలమైన ఈ ప్రదేశంలో కొండపైన వెలసిన ఉమామహేశ్వర దర్శనం అతిముఖ్యమైనటువంటిది.

హైదరాబాదు, కర్నూలు, తిరుపతి, గుంటూరు మొదలైన పట్టణాల నుండి సరాసరి బస్సు మార్గమున్నది. రోడ్డు మార్గంగా వెళ్తున్నప్పుడు పర్వతాలపైప్రకృతిసంపదను, వృక్షసంతతిని, తనివితీరా దర్శించి ఆనందించవచ్చు.

` మత్స్యరాజ విజయలక్ష్మి


ఒకప్పుటి రవి అస్తమించని
సామ్రాజ్యానికి
భారతదేశ మూలాలున్న
ప్రధాని రిషి సునాక్

RNI No. TELTEL/2011/39497 NOVEMBER 2022 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication: 1st November Date of Posting: 8th November




Published, Edited and Printed by T Shanti at Flat No. 45058, Janapriya Utopia, Hyderguda, Attapur, Hyderabad-500048. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001.